


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 06-09-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 311 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మానవాళి సంక్షేమానికి ఊతం

## మేధోమథనం

- రష్యా అభివృద్ధికి భారత్ బిలియన్ డాలర్ల రుణం
- ఆర్థిక దౌత్యానికి ఈ విధానం కొత్త దారి
- రూ. 10.45 లక్షల కోట్లు విలువ చేసే 15 ఒప్పందాలు
- సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ మంత్రంతో నవభారత నిర్మాణం
- రష్యా వేదికగా మోదీ సంచలన ప్రకటన...



న్యూఢిల్లీ: తూర్పు దేశాల అభివృద్ధిలో భాగంగా భారత్ 1 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. రష్యాలోని వ్లాదివోస్తోక్‌లో తూర్పు దేశాల ఆర్థిక ఫోరం (ఈఈఎఫ్) ఐదో సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం పాల్గొన్నారు. తూర్పు దేశాల అభివృద్ధి కోసం భారత్ బిలియన్ డాలర్లు ఇవ్వనుంది. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా మా ప్రభుత్వం తూర్పు ఆసియా సంబంధాల్లో చురుగ్గా పాల్గొంటోంది. మన ఆర్థిక దౌత్యానికి ఈ విధానం కొత్త దారి చూపిస్తుంది... అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తూర్పు దేశాల ఆర్థిక సదస్సుకు తనను ఆహ్వానించినందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా జరిగిన మేథోమథనం కేవలం తూర్పు ప్రాంతానికి మాత్రమే కాకుండా మొత్తం మానవాళి సంక్షేమానికి ఊతమిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. తూర్పు దేశాలతో భారత్‌కు ఉన్న అనుబంధం ఈనాటిది కాదనీ, చాలా పురాతనమైనది మోదీ అన్నారు. వ్లాదివోస్టోక్లో తొలి దౌత్య కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది భారతదేశమేనని గుర్తుచేశారు. ఇతర దేశీయులపై ఆంక్షలున్నప్పటికీ కూడా భారతీయుల కోసం వ్లాదివోస్టోక్ తరువాయి 2లో..

### గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః

## నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం

**ప్రతీ స్కూలును సంస్కరిస్తున్నాం**
**ఉత్తమ విద్యారులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే**
**గురువులకు నా పాదాభివందనాలు**
**ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**



విజయవాడ : గురువులందరికీ వందనాలు. నాకు చదువు నేర్పిన గురువులకు పాదాభివందనాలు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడలోని మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన గురుపూజోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యాపకుడిగా జీవితాన్ని ప్రారంభించి.. రాష్ట్రపతిగా ఎదిగిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ అందరికీ ఆదర్శమని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గురువుల పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు చూపించారని అన్నారు. గురువు వెంకటప్పయ్య పేరుతో వైఎస్సార్ పులివెందులలో స్కూల్‌ను స్థాపించారని తెలిపారు. వైఎస్సార్ ఫౌండేషన్ ఇప్పటికీ ఆ స్కూలును నడుపుతోందని అన్నారు. గురువు విద్యార్థుల గుండెలపై ముద్ర వేయగలరు అనేందుకు ఇదే నిదర్శనమన్నారు. గురువు చేసిన పని ఎవరూ చేయలేరన్నారు. రాష్ట్రంలో నిరక్షరాస్యత శాతం సున్నా చేయాలన్నది తన లక్ష్యంగా సీఎం జగన్ పేర్కొన్నారు. బ్రిక్స్ ఎకానమీ లెక్కల ప్రకారం కాలేజీలకు తరువాయి 2లో..



## పెట్రోల్, డీజిల్ కార్లను నిషేధించేది లేదు

### పరిశుభ్ర ఇంధనం వైపు మళ్లాలి .. గడ్కరీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : దేశంలో డీజిల్, పెట్రోల్ కార్లను నిషేధించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రోడ్డు రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దేశ ఎగుమతులు, ఉపాధి రంగంలో ఆటోమొబైల్ రంగం పాత్రను ప్రభుత్వం గుర్తెరిగిందని పేర్కొన్నారు. తరువాయి 2లో..

## ధర్మమే మనకి దారి చూపిస్తుంది

### కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్



అమరావతి : 'ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మమే మనకి దారి చూపిస్తుంద'ని కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. గురువారం గుంటూరు, క ృష్ణా తరువాయి 2లో..

## మరో 30 ఏళ్లు వైసీపీదే అధికారం

### వైకాపా అధికార ప్రతినిధి సి.రామచంద్రయ్య



తాడేపల్లి: టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు గురించి అయ్యన్న పాత్రుడితో మాట్లాడించింది చంద్రబాబు నాయుడే అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సి.రామచంద్రయ్య ఆరోపించారు. గురువారమిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో మరో 30 ఏళ్లు వైఎస్సార్‌సీపీనే అధికారంలో ఉంటుందని చంద్రబాబుకు అర్థమయ్యింది. అందుకే అయ్యన్న పాత్రుడి ద్వారా టీడీపీ.. బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తుందని చెప్పించారన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయ్యింది.. అలానే ఏపీలో కూడా త్వరలోనే టీడీపీ ఖాళీ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 100 రోజుల పాలనలో చంద్రబాబు వంద అబద్ధాలు.. 101 కుట్రలు చేశారని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగిన మాట వాస్తవమే ఐతే.. నిజంగానే 8మందిని హత్య చేస్తే.. ఎందుకు మీడియాలో రాలేదు.. ఎందుకు పోలీస్ తరువాయి 2లో..

## ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్‌గా రమణారెడ్డి



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రత్యేక కమిషనర్, ఎక్స్ అఫిషియో కమిషనర్‌గా నియమితులైన ఎన్‌వి రమణారెడ్డి గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ భవన్ అసిస్టెంట్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఐఆర్‌పీఎస్ (1986) బ్యాచ్ అధికారి అయిన రమణారెడ్డి ఇండియన్ రైల్వే లోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రోటోకాల్ విభాగం సెక్రటరీగా, సమాచార పౌర సంబంధాల తరువాయి 2లో..




## విజ్ఞాన జ్యోతులను వెలిగించేది గురువే

### పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : గురువు మనిషిలో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తారని పర్యాటక క్రీడలు సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస రావు పేర్కొన్నారు. తనకు గురువులు నేర్పించిన విద్యతో ఈనాడు తానీ స్థాయికి చేరగలిగే అన్నారు. గురువారం అనకాపల్లి రావు గోపాలరావు ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రమయేవ జయతే అన్నట్లుగానే విద్య వికాసానికి మూలం అవుతుందన్నారు. విజయం అనేది శ్రమతోనే వస్తుందని, దానికి విద్య కూడా తోడైతే తాను అభివృద్ధి చెందడమే కాకుండా ఇతరులను కూడా అభివృద్ధి పథంలో నడిపించ వచ్చని చెప్పారు. తాను విద్యాదానమే లక్ష్యంతో డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసి 2లక్షల మంది విద్యార్థులకు విద్యను అందించానన్నారు . విజయానికి విద్యా శ్రమతోపాటు ఆత్మవిశ్వాసం కూడా ఉండాలన్నారు. గురువు అంటే అన్ని విషయాలను కూలంకషంగా బోధించాలని, జ్ఞానం ప్రసాదించాలని, దిశానిర్దేశం చేసిన వాడే గురువు అవుతాడు అన్నారు. ఈ రోజుల్లో ఉన్న బోధకుడు( టీచర్) నిబద్ధతతో పని చేసి విద్యార్థి అభివృద్ధిని కాంక్షించిననాడే గురువుగా మారుతాడు అని చెప్పారు.

వి ఎం ఆర్ డి ఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు భరోసాగా అమ్మ ఒడి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు పిల్లలను బడికి పంపితే తల్లులకు జనవరి 26 నుండి రూ 15,000 అందజేస్తారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో గురువులందరూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆయన ఉపాధ్యాయుడు విద్యావేత్త తత్వవేత్త అని అటువంటి మహానుభావుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మన అదృష్టం అని చెప్పారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ కు ప్రపంచ మేధావుల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన వేదాలను ఉపనిషత్ లను అనువదించారని తెలిపారు. తల్లిదండ్రులు సంస్కారాన్ని నేర్పి తే గురువు విలువలతో కూడిన విద్య నేర్పిస్తాడు అన్నారు. అనకాపల్లి శాసనసభ్యుడు గుడివాడ అమరనాథ్ అధ్యక్షత వహించిన ఈ సభలో పార్లమెంటు సభ్యులు జి మాధవి బి సత్యవతి శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గొల్ల బాబురావు ప్రసంగించారు. అనంతరం మంత్రి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జెసి 2 సూర్యకళ, జిల్లా విద్యాశాఖాధికారి, ఆర్డీవో సీతా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ యూనివర్సిటీ

## విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

ఆంధ్రవిశ్వకళాపరిషత్‌: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నేడు డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుంది.

# పౌష్టికాహారం మహోత్సవం



అనంతగిరి : పౌష్టికాహారం మహోత్సవం వెయ్యి రోజుల పూర్తి యిన సందర్భంగా అనంతగరి అంగన్‌వాడి వన్‌లో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపిటిసి డి గంగరాజు, టీచర్ పి.సరస్వతి మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి తల్లిలు గర్భగుడిలో పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు పాలన దళితులకు వ్యతిరేకంగా సాగింది



విశాఖపట్నం : నగర పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వి.జే అజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశం ఆవిర్బావం నుండి కుల రాజకీయాలకు తెర తీశారని , తెలుగు దేశం పాలనలో ముఖ్యంగా దళితలను టార్గట్ చేస్తూ వారిపై యదేచ్ఛగా దాడులు చేశారు. ఆనాటి కారంచేడు దళితలు ఉంచుడురు ఉత్త మెదలు అనేక సంఘటనలో దళితలు ప్రాణాలు కోల్పోయారు. నేటి సంఘటన ... నేటి తాడి కొండ శాసన సభ్యుడు డా. ఉండవల్లి దేవిపై తెలుగు దేశం అగ్రవర్ణాలు జరిపిన అవమానకర కుల దాడులను తాజాగా ఉదాహరణ అని అన్నారు . చంద్ర బాబు పరిపాలన దళితలకు వ్యతిరేకంగా సాగింది అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ, అనకాపల్లి పార్లమెంట్ ఎస్.సి విభాగం కో- ఆర్డినేటర్ ప్రేమ బాబు, నగర పార్టీ ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ 41వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా శ్యాంనగర్ కాలనీలో గురువారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రామనికి ముఖ్య అతిథిగా 41వ వార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ ( కుట్ట ) హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న, రాహుల్, సుధా మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.*



*గోపాలపట్నం ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించిన ఉద్దండం చిట్టి వెంకట రామ్ ప్రస్తుతం దేవరాపల్లి ప్రభుత్వ పాఠశాలలో లెక్కలు మాస్టారుగా ఉద్యోగం నిర్వర్తించు చున్నారు.. ఆయన ఈ సంవత్సరం విశాఖ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారానికి ఎంపికైనారు. ఈ విషయం తెలిసిన ఏం ఎల్ ఏ గణబాబు తన తోటి చిరకాల మిత్రుడు రామ్‌కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.*

# బిఎస్ఎన్ఎల్ బహిరంగ చర్చా వేదిక

పెద్దాపురం :తూర్పు గోదావరి జిల్లా బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వారి అధ్యక్షతన ఈనెల 7వతేదీన సాయంత్రం 3 గంటల నుండి పెద్దాపురం టెలిఫోన్ ఎక్సైంజ్ నందు వినియోగదారుల చర్చా వేదిక నిర్వహించబడుచున్నది. అందు వినియోగదారుల పాల్గొని సమస్యలు, సూచనలు, సలహాలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

## జాతీయ లా యూనివర్శిటీలో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సబ్బవరం : దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ లో ఉపాధ్యాయ దినోత్స వంను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విశ్వవిద్యాలయ సీనియర్ అధ్యాపకులు ప్రొ.భవాని ప్రసాద్ పాండా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆద ర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు తెలుపుతూ, ఉపాధ్యాయుడి నిజమైన గౌరవం తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరినప్పుడే అని అన్నారు. ఈ కార్యక్రమములో డిఎస్ఎన్ఎల్‌యు అకాడెమిక్ అఫైర్స్ అండ్ రీసెర్చ్ డా. దయా నంద మూర్తి సి.పి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మన బాధ్యత



## మంత్రి ముత్తంశెట్టి

అనకాపల్లి : ఉపాధ్యాయులను గౌరవించు కోవడం మన బాధ్యత అని, మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్ అధ్యక్షతన జరిగిన గురుపూజోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యకు అధిక ప్రాదాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుమహేశ్వర, సాక్షాత్తు గురుబ్రహ్మ, వారసులుగా ఉపాధ్యాయులు విద్యార్దులను విజ్ఞాన వేత్తలుగా తయారు చేసిన రోజే గురువుకి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్ది కాంద్రేగుల సత్యవతి, అరకు ఎంపీ గొట్టేటి మాదవి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లా బాబూరావు, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, విఎంఆర్డీఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎం.వి సూర్యకళ, తదితరులు ప్రసంగించారు. అమర్‌నాధ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు అదిక ప్రాదాన్యత ఇచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 67 శాతం అక్షరాస్యత ఉందని, శతశాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దా లన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. అమ్మఒడి పథకం ద్వారా 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతీ విద్యార్దికి ఏటా 15 వేల రూపాయలు ఇవ్వాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బిటెక్ చదివి రాజకీయ రంగంలో ప్రవేశించడానికి ముఖ్య కారకులైన మా గురువు ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావుని గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించడం ఎంతో ఆనందదాయకమన్నారు. పార్లమెంట్ సభ్యురాలు కాంద్రేగుల సత్యవతి మాట్లాడుతూ స్వర్గీయ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రష్యాపర్యటనలో ఉండగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను రాష్ట్రపతిగా నియమించారని గుర్తుచేసారు. ఆయన జన్మదినం రోజు యావత్తు దేశంలో జన్మదిన వేడుకలు గురుపూజోత్సవంగా నిర్వహించుకోవడం పూర్వజన్మ శుక్రుతం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్దులు నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలను ఉపాధ్యాయులను అబ్బుర పరిచాయి.అలాగే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డులు ప్రసంశా పత్రాలు అందజేసారు. ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు మళ్ల బుల్లిబాబు, మందపాటి జానకిరామరాజు, ఆళ్ల నాగేశ్వరరరావు, దంతులూరి దిలీప్ కుమార్ కొణతాల మురళీకృష్ణ, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, నారపిన్ని చంద్రశేఖర్, సూరిశెట్టి రమణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పాకలో భారీ చోరి



అనకాపల్లి : మండ లంలో కొప్పాక గ్రామంలో భారీ చోరి జరిగింది. స్టీలు ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగి తుఅప్పారావు ఇంట్లో దొంగలు పడి 67 తులాల బంగారం పది లక్షల 80వేల రూపా యలు నగదు అపగరించుకుపోయారు. బుధ వారం విశాఖపట్నంలో బందువుల ఇంటికి అప్పారావు కుటుంబ సభ్యులు తరలివెళ్లారు. గురువారం వచ్చి చూసే సరికి నగదు అపహ రణకు గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫింగర్ ప్రింట్స్‌సేకరిస్తున్నారు.

# నవ సమాజస్థాపనలో గురువులే కీలకం

- ఎయు సైకాలజీ విభాగంలో ఘనంగా గురుపూజోత్సవం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌: దేశ నవ సమాజస్థాపనలో గురువుల పాత్ర అత్యంత ప్రశంసనీయమని ఎయూ సైకాలజీ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య ఎంవిఆర్ రాజు కొనియాడారు. గురువారం ఎయు సైకాలజీ విభాగం విద్యార్థులు ఉపాధ్యాయదినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ రాజు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను తెలియచేసారు. ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ గురువులను గౌరవించాల్సిందేనన్నారు. దేశ రక్షణ, ఆచార, సాంస్కృతి, సాంప్రదాయాలు పరిరక్షణ గురువులతోనే సాధ్యమన్నారు. భవిష్యత్‌లో సైకాలజిస్టుల కీకలపాత్ర పోషిస్తారన్నారు. ఇతర దేశాల్లో ఎక్కువ కాలం అక్కడ ప్రజలు జీవిస్తున్నారని, అయితే మన దేశంలో మాత్రం అనేక మంది మానసిక సమస్యలు ఎదుర్కోంటున్నారన్నారు. దీనిని అధిగమించాలంటే సైకాలజిస్టులను అన్ని సంస్థల్లోను నియమించబడే విధంగా పార్లమెంట్‌లో తక్షణమే బిల్లు పాస్‌కావాలన్నారు. రాజ్యసభలో ఇప్పటికే ఈ బిల్లు ఆమోదం పొందిందన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళిర్పించారు.

సైకాలజీ విభాగం సీనియర్ విద్యార్థి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆచార్య ఎంవిఆర్ రాజుతోపాటు అధ్యాపకులు డాక్టర్ సునీత, సుభాషిణి, జ్యోత్స్న, శర్వాణి, అంజని, అరుణశ్రీ, పవన్ తదితరులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు బహుకరించారు. స్కూల్ ఆఫ్ దియేటర్ ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. బంగ్లాదేశ్‌కు చెందిన ప్రియాంకా సర్కార్ నృత్యంకు విద్యార్థులు జేజేలు పలికారు. నేహా అక్షయ నృత్యాలు ఆద్యంతం మైమరిపించాయి.

మొదటి పేజీ తరువాయి

# మానవాళి సంక్షేమానికి ఊతం మేధోమథనం

తలుపులు తెరిచే ఉంచింది అని పేర్కొన్నారు. 2024 నాటికి భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నామన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అన్న మంత్రంతో నవభారతాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తోందని మోదీ పేర్కొన్నారు.

తూర్పు తీరంలో అభివృద్ధికి రష్యాతో కలిసి నడుస్తామని మోదీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యాక్ట్ ఫర్ ఈస్ట్‌పాలసీని ఆవిష్కరించిన ప్రధాని.. తూర్పు తీరం అభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఆ విషయంలో తమ వైఖరి ఒకటే.. పుతిన్ పక్కనుండగా పాక్‌కు మోదీ హెచ్చరిక!**

యాక్ట్ ఫర్ ఈస్ట్ విధానంలో భాగంగా తూర్పు ఆసియాలో భారత్ చురుకుగా వ్యవహరించనుందని, ఇది తమ ఆర్థిక దౌత్యంలో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. మరోవైపు, భారత్, రష్యాల మధ్య రక్షణ, ఇంధన సహా పలు రంగాల్లో సహకారాన్ని పెంపొదించుకోడమే లక్ష్యంగా బుధవారం జరిగిన చర్చల్లో మొత్తం 10.45 లక్షల కోట్లు విలువ చేసే 15 ఒప్పందాలు కుదిరాయి. వాణిజ్యం, పెట్టుబడులు, ఆయిల్, గ్యాస్, అణు శక్తి, రక్షణ, అంతరిక్షం, సముద్ర రవాణా తదితర అంశాలలో సహకారంపై మోదీ చర్చించారు. తాము ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యానికి వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. ఇస్రో చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టుకు సహకరిస్తోన్న రష్యా ఆస్ట్రోనాట్స్‌కు శిక్షణ ఇవ్వనుంది. తమ మధ్య స్నేహం మరింత బలపడుతోందని, వ్యూహాత్మక భాగస్వామ్యం వల్ల ప్రయోజనం కలగడమే కాదు, ప్రజల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుందని మోదీ పేర్కొన్నారు.

# నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం

వెళుతున్న విద్యార్థులు మన దేశంలో కేవలం 36 శాతమేనని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పుకు కట్టుబడి ఉన్నామన్నారు. దీనిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్లో మార్పులు తెస్తామని, ప్రతి స్కూల్‌ను ఇంగ్లీషు మీడియం చేయాలని తాపత్రయపడుతున్నానన్నారు. ప్రతి విద్యార్థి గవర్నమెంట్ స్కూల్‌కు రావాలనే విధంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతామని చెప్పారు. అనంతరం రాష్ట్రంలో ఉత్తమ సేవలందించిన గురువులకు ఆయన అవార్డులు అందజేశారు.

గురుపూజోత్సవంలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, కన్నబాబు, కొడాలినాని, పేర్నినాని, చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి , పార్థసారథి, మల్లాది విష్ణు, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలో ఉత్తమ సేవలందించిన గురువులకు ప్రభుత్వం ఈ పురస్కారాలను ప్రదానం చేయనుంది.

# పెట్రోల్, డీజిల్ కార్లను నిషేధించేది లేదు

ఎగుమతుల్లో ఆటోమొబైల్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. పెద్దసంఖ్యలో వాహనాలున్న దేశం ముడిచమురు దిగుమతుల విషయంలో సమస్యలు ఎదుర్కొంటోందని, ఇక కాలుష్యం, రహదారుల భద్రతలోనూ సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పుకొచ్చారు. దేశంలో రూ 4.50 లక్షల కోట్ల విలువైన ఆటోమొబైల్ రంగం పరిశుభ్ర ఇంధనం వైపు మళ్లాలని పిలుపుఇచ్చారు. కాలుష్యం తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం ప్రజల్లో అనారోగ్య సమస్యలను వ్యాప్తి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# మరో 30 ఏళ్లు వైసీపీదే అధికారం

రికార్డుల్లోకి ఎక్కలేదని ఆయన ప్రశ్నించారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న గొడవలను తన రాజకీయ ప్రయోజనాల కోసం బాబు పెద్దవిగా చూపుతూ రాద్ధాంతం చేస్తున్నారని రామచంద్రయ్య మండి పడ్డారు. పార్టీ కార్యక్రమాలకు ఎవరూ రాకపోవడంతో చంద్రబాబు డబ్బులిచ్చి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని రామచంద్రయ్య ఆరోపించారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లను తీసుకొచ్చి జగన్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పాలనలో ప్రభుత్వ అధికారుల మీద టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు దాడి చేస్తే బాబు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోడెల అరాచకాలపై సిట్ ఏర్పాటు చేసే పరిస్థితి వస్తే.. చంద్రబాబు ఎందుకు మాట్లాడలేక పోతున్నారని ప్రశ్నించారు. టీడీపీ నేతలు ఆంబోతుల్లా తయారై రాష్ట్రాన్ని దోచుకున్నారని మండి పడ్డారు. చంద్రబాబుకు నచ్చిన 10 గ్రామాలను ఎంచుకుని.. జన్మభూమి కమిటీల వలన జరిగిన అన్యాయాలపై.. జగన్ ప్రభుత్వం వలన జరిగిన మేలుపై చర్చ పెడదాం. అందుకు బాబు సిద్ధమేనా అని ఆయన ప్రశ్నించారు. జగన్ సంక్షేమ పాలన నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని రామచంద్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధర్మమే మనకి దారి చూపిస్తుంది

జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆశీస్సులు ఉన్నంతకాలం ధర్మం కాపాడబడుతుందని, రక్షించబడుతుందని పేర్కొన్నారు. గురువారం జిల్లాల పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి మంగళగిరి మండలం ఆత్మకూరులో పర్యటిస్తారు. నీలగిరి ఫౌండేషన్ వర్మీ కాంపోస్ట్ యూనిట్‌ను సందర్శిస్తారు. పసుపు, మిరప ఆర్గానిక్ పంట రైతులతో ఆయన ముచ్చటిస్తారు. అనంతరం పెనమలూరులో పర్యటిస్తారు.

**సీఎం జగన్‌తో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ భేటీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ భేటీ అయ్యారు. గురువారం సీఎం వైఎస్ జగన్ నివాసానికి వెళ్లిన గిరిరాజ్ సింగ్ ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.

ఆక్వా రైతులకు మరిన్ని ప్రోత్సాహకాలు

దేశ వ్యాప్తంగా ఆక్వా రైతులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పశు సంవర్థక శాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. ఏపీలోని ఆక్వా రైతులు దేశానికే తలమానికంగా ఉన్నారని ఆయన ప్రశంసించారు. ఇక్కడి రైతులు అనుసరిస్తున్న నూతన పద్ధతులు కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆయన కృష్ణాజిల్లా నందివాడ మండలం జగన్నాధపురం చేపల చెరువును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ఆక్వా రైతులతో సమావేశమయ్యారు. అలాగే ఆక్వారైతులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను కూడా అడిగి తెలుసుకున్నారు. చెన్నై నుంచి ఏపీకి సీడ్ తీసుకు రావడం ఇబ్బందిగా ఉందని రైతులుఆయనకు వివరించారు.దీనికిస్పందించిన కేంద్ర మంత్రి 850కోట్లతో సీడ్‌పైపళ్‌లైన్ వేయడానికి కేంద్రం సానుకూలంగా ఉందన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాను చెల్లించాల్సి ఉంటుందన్నారు. గతంలో కంటే రొయ్యలు ఎగుమతులు బాగా పుంజుకున్నాయని ఆయన వెల్లడించారు. దేశం నుంచి 47వేల కోట్ల నాణ్యమైన రొయ్యల ఎగుమతులు జరిగాయని మంత్రి వెల్లడించారు. రొయ్యల దానం ధరలు బాగా పెరిగాయని రైతులు వెల్లడించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ ధరలను సమీక్షిస్తామని అన్నారు. ప్రధాన మంత్రి నరేం ద్ర మోదీ నేతృత్వంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహన్ని ఇస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా కృష్ణాజిల్లాలో మత్స్య, ఆక్వా పరిశ్రమల అభివృద్ధికిఅనుసరిస్తున్ననూతన టెక్నాలజీ గురించి ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

# ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్‌గా రమణారెడ్డి

శాఖ కమిషనర్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం మాతృ సంస్థ అయిన ఇండియన్ రైల్వేలోని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ విభాగంలో పనిచేస్తూ తిరిగి డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన రమణారెడ్డిని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రత్యేక కమిషనర్, ఎక్స్ అఫీషియో కమిషనర్, టూరిజం శాఖ కమిషనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే.

# కొనసాగుతున్న దర్యాప్తు..

## నిందితులు కోసం రెండు ప్రత్యేక బృందాలు గాలింపు

మధురవాడ : వాంబే కాలనీ లో ఇటీవలే జరిగిన దారుణ హత్యపై సిటీ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు దర్యాప్తు వేగవంతం చేశామని సిఐ రవి కుమార్ తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అనుమానితులను వివిధ కోణాల్లో విచారిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు, ప్రత్యేకంగా నిందితులను పట్టుకోవడానికి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశామని, అలాగే రాత్రి వేళలో పూర్తిస్థాయి గస్తీ నిర్వహిస్తున్నామని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని తెలిపారు. అసాంఘిక శక్తులు, కార్య కలాపాలకు పాల్పడిన వారిని వదిలేది లేదని పీఎం పాలెం సీఐ హెచ్చరించారు. రాత్రి 10 దాటితే రోడ్లపై రౌడీ గ్యాంగ్‌లు, జులాయి బ్యాచ్‌లు కనిపిస్తే జైల్‌కు పంపిస్తామని చెప్పారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు గస్తీ నిరంతరం పని చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులను గౌరవించడం మన సంప్రదాయం

- వీసీ ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు
- డిసిపి రంగారెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డిని డిసిపి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా గురువారం ఉదయం ఆయన కార్యాలయంలో కలిసారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆచార్య ప్రసాద రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను గౌరవించడం భారతీయ సంప్రదాయమన్నారు. వర్సిటీలో విద్యను అభ్యసించడం ఎంతో గర్వకారణమన్నారు. దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను ఏయూ అందిస్తోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనసుకు హత్తుకోనేలా పాఠాలు బోధించాలి

- విద్యార్దులను ఆకట్టు కోవాలి
- ఉత్తమ విద్యార్దులుగా తీర్చిదిద్దండి
- జివియంసి పాఠశాలకు గుర్తింపు తేవాలి
- శతశాతం ఫలితాలు సాధించండి
- సృజనాత్మకతతో తరగతులలో బోధన నిర్వహించండి
- ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తా
- జివిఎంసి కమిషనర్ డా.జిసృజన



విశాఖపట్నం: ఉపాధ్యాయులు విద్యార్దుల మనసుకు హత్తుకోనేలా పాఠాలు బోధించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. కాన్ఫరెన్స్‌హాలులో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిధిగా హజరైనారు. ఉపాధ్యాయులు గొంతువిప్పి వారి వాయిస్ తో విద్యార్దులను ఆకట్టుకోవాలని పేర్కోన్నారు. జివియంసి పాఠశాలల్లో పేద విద్యార్దులు విద్యనభ్యసిస్తుండడం వలన వారిని ఉత్తమ విద్యార్దులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అందరు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఉత్తమ ఫలితాల సాధన ద్వారా జివియంసి పాఠశాలలకు గుర్తింపు తేవాలని హితవు పలికారు. నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలనికోరారు. సృజనాత్మకతతో తరగతులలో బోధన నిర్వహించాలని పేర్కోన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏడిసి-3 సన్యాసిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడం సమాజ అభివృద్ధికి దోహదపడేవారిని గౌరవించు కోవడం అందరి కర్తవ్యంగా పేర్కోన్నారు. ఏడిసి-1 ఏ.వి.రమణి పాఠశాలల అభివృద్ధికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి దోహదపడుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన డి.ఇ.ఓ బి.లక్ష్మినరస, స్కూల్ సూపరేవైజర్ సాంబశివరావు, ఉపాధ్యాసంఘాల నాయకులు నాగేశ్వరరావు, రవి సిద్దార్ధ, పి.వి.ఎన్.కుమార్, యస్.పి.నాయుడు, బి.హేమ, ఏ.ఓంరాం, రాంబాబు, త్రినాధమూర్తి తదితరులు ప్రసంగించారు.

## స్మారక బహుమతికి నిధులు బహూకరణ

వర్సిటీ వీసీ ప్రసాద రెడ్డికి డి.డి అందజేసిన వై.ఆర్ రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ ఎంహెచ్ఆర్ఎం విభాగంలో ప్రధములుగా నిలచిన విద్యార్థికి ప్రతీ సంవత్సరం స్నాతకోత్సవంలో ప్రైజ్‌ను అందించాలని స్టీల్‌ప్లాంట్ విశ్రాంత ఉన్నతాధికారి వై. రఘురామి రెడ్డి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కోరారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి దీనికి సంబంధించిన రూ 1.5 లక్షలు డి.డిని అందజేశారు. తన తల్లిదండ్రులు వై.సీతారామమ్మ, వెంకట రమణారెడ్డి స్మారక ప్రైజ్‌ను ఎంహెచ్ఆర్ఎం కోర్సులో ప్రథమ స్థానంలో నిలచిన విద్యార్థికి అందించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్మారక బహుమతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని వీసీ ప్రసాద రెడ్డి అన్నారు. ఇటువంటి ప్రైజ్‌లు విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. విద్యార్థులమధ్య ఆరోగ్యకరమైన పోటీని కలిగిస్తూ, నూతన లక్ష్యాలను స్థిరపరచుకునే విధంగా స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



గురువారం విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 28వ వార్డులో ఉన్న ప్రభుత్వ మూడు పాఠశాలలు అనగా ఎంజీఎం హై స్కూల్ మరియు సిబిఎం అప్పర్ ప్రైమెరీ స్కూల్ మరియు అల్లిపురం న్యూ ప్రైమరీ స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయు లను సన్మానించారు. దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరియు గీతం విద్యా సంస్థల అధినేత శ్రీభరత్. డా. విల్లూరి చక్రవర్తి, తిరుమలాదేవి, 30వ వార్డు అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాక్ ఫర్ గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ విన్నర్స్‌కు బహుమతి ప్రదానం

విశాఖపట్నం: జివియంసి పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు "వాక్ ఫర్ గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్" పోటీలలో గెలుపొందిన వారికి అదనపు కమిషనర్ -1 ఏ.వి.రమణి, అదనపు కమిషనర్-3 విశ్వనాథ సన్యాసిరావులు మొమెం టోలు అందజేశారు. ప్రథ మ, ద్వితీయ, తృతీయ, 20 కన్సోలేషన్ బహుమతులను ఈ సందర్భంగా అందజే శారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్వర్యంలో నిర్వహించారు.

## వీఎంఆర్డీఏ బలోపేతానికి కృషి చేయాలి

వీఎంఆర్డీఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు



సిరిపురం: వీఎంఆర్డీఏలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సంస్థ బలోపేతానికి కృషి చేయాలని వీఎంఆర్డీఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు. వుడా వీఎంఆర్డీఏగా మారి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా గురువారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో అధికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ చిత్త శుద్ధితో పని చేసి వీఎంఆర్డీఏ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగ పరంగా ఎవరికి ఏ అవసరం ఉన్న ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి అన్ని వేళలా ముందుంటామని అన్నారు. ఐతే పని విషయంలో రాజీ పడేది లేదని, పారదర్శకంగా, కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, విశ్రాంత వుడా ఉద్యోగులకు ఐ.డి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.కోటేశ్వర రావు, సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగాధిపతులు హరిప్రసాద్, రామ్మోహన్ రావు, రాజు, సురేశ్, రాజరావు తదితరులు హాజరైనారు.

## 8న రోటరీ చెస్ టోర్నమెంట్

గోడపత్రిక ఆవిష్కరించిన పోర్ట్ సిటీ ప్రతినిధులు




విశాఖపట్నంః రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ 'చెస్ టోర్నమెంట్'(చదరంగం పోటీ) ఎనిమిదో తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి పాత జైల్ రోడ్ సమీపాన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కనున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో నిర్వహించనున్నట్టు సంస్థ సంస్థ ఛైర్మన్ యూత్ ఎఫైర్స్ డాక్టర్ ఎల్. చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ టోర్నమెంట్ గోడపత్రిక ఆవిష్కరణ గురువారం ఉదయం జగదాంబ కూడలిలో (మక్కామసీదు పక్కన) ఉన్న రోటరీ గ్రాండ్యూర్ హాలులో రోటరీ బ్లడ్ బ్యాంక్ ఛైర్మన్ కేఎస్ఎంకే మూర్తి చేతులమీదుగా జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ ప్రసిడెంట్ రొటేరియన్ ఇందిర వడ్లమాని సారధ్యంలో నిర్వహించే ఈ పోటీలు బాల బాలకలకు విడివిడిగా అండర్ 15, అండర్ 12, అండర్, 9 విభాగాలల్లో, అండర్ 7 ఈ నాలుగు విభాగాల్లో జరుగుతాయని నిర్వాహకులు వివరించారు. నామమాత్రపు ప్రవేశ రుసుము చెల్లించి ఈ పోటీల్లో పాల్గొనే బాల బాలికలకు ఒక్కో విభాగంలో ఐదు ట్రోఫీలు బహూకరించనున్నట్టు యూత్ ఎఫైర్స్ ఛైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు.

ఏడో తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులు తమ సొంత చెస్ కిట్లు, గడియారాలతో ఈ పోటీలో పాల్గొనాల్సి ఉం టుందని నిర్వాహకులు సూచించారు. రిజిస్ట్రేషన్ ఇతర సమాచారం కోసం 9247563143 నంబం ్లో విజయ్ కుమార్‌ను సంప్రదించాల్సి ఉంటుం ది. క్లబ్ సర్వీసెస్ ఛైర్మన్ కెప్టెన్ కాళీ ప్రసాద్, ఆర్బిటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా గురుపూజోత్సవం

చోడవరంః మండలంలోని పలు పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కస్తూరిభాగాంధీ పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎస్.పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డు అధ్యాపకులు ఎన్.దేముడు, ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ప్రసాద్ పాల్గొని విద్యార్దుల భవితకు ఉపాధ్యాయుల పాత్రపై వివరించారు. ఉపాధ్యాయులు కేవలం విద్యార్దులను తీర్చిదిద్దడమే కాకుండా, మార్గదర్శిగా, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్దినిలు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యాలు, లఘునాటికలు ఆట,పాటలు అలరించాయి. జుత్తాడ మండల పరిషత్తు పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## చోడవరంలో ఎల్ అండ్.టి కంపెనీ వారిచే ఏకరూప దుస్తులు పంపిణీ

చోడవరంః మండలంలోని జుత్తాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థినీ, విద్యార్దులకు 112 జతల ఏకరూప దుస్తులను విశాఖ ఎల్.అండ్.టి.కంపెనీ వారు ఉచితంగా పంపిణీ చేశారు.

గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి సీతబాబు, విద్యాకమిటీ ఛైర్మన్ పీలా వెంకట గణేష్, పాఠవాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్దులకు అందచేశారు.

పాఠశాల అభివృద్ధికి, విద్యార్దులకు చేయూత నిచ్చేందుకు మరింత తోడ్పాటునందిస్తామని ఎల్.అండ్.టి. కంపెనీ ప్రతినిధులు పేర్కోన్నారు. విద్యార్దులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకల గెడ్డ ఆశ్రమపాఠశాలలో ఘనంగా గురు పూజోత్సవం

అనంతగిరిః మండలంలో గల చిలకల గెడ్డ స్కూల్ కాంప్లెక్స్‌లో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు స్థానిక మండల విద్యాశాఖ అధికారి యల్. బి , వెంకట్రావు ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయిని పదవీ విరమణ పొందిన ఎస్తేరు రాణిని ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను వక్తలంతా కొనియాడారు అంతకుముందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ యల్ బి వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత గలదని దాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు శాయశక్తులా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పడాల్, మల్లేష్, రాంబాబు, దాసరధి, సుబ్బారావు నాగేష్ తదితర ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు,

## 4.0 పారిశ్రామిక విప్లవానికి యువత సిద్దంగా ఉండాలి

గీతం ఐఇ(ఐ) ప్రారంభత్సవంలో రియిర్ అడ్మిరల్ శేఖర్ మిట్టల్



సాగర్‌నగర్ః ఇండస్ట్రీ 4.0 పేరిట ప్రపంచ వ్యాప్తంగా నూతన ప్రారిశ్రామిక విప్లవంతో పరిశ్రమల అనుసంధానం అవుతున్న నేపద్యంలో ఇంజనీరింగ్ వంటి సాంకేతిక విద్యలు అభ్యసించే యువత తగిన నైపుణ్యాలతో సిద్దంగా ఉండాలని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మేరీటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్) మేనేజింగ్ డైరక్టర్ రియర్ అడ్మిరల్ శేఖర్ మిట్టల్ పిలుపునిచ్చారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ శాఖకు అనుబంధంగా ఏర్పాటయిన ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా ) మెకానికల్ విద్యార్థి విభాగాన్ని గురువారం ఆయన ముఖ్యఅతిధిగా హజరయి ప్రారంభించారు. డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, మెకట్రానిక్స్, రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, బిగ్‌డేటా వంటివి వస్తు ఉత్పాదక రంగంలో, పరిశ్రమలలో ఇప్పటికే కీలక స్థానం ఆక్రమించాయని ఆయన వివరించారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా నైపుణ్య శిక్షణ అందించడానికి ముంబాయి, విశాఖలలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మేరీటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ కృషి చేస్తోందన్నారు. విశాఖలోని తమ కేంద్రంలో సరికొత్త సాఫ్ట్‌వేర్‌లు, హర్డ్‌వేర్‌లను విద్యార్ధుల శిక్షణ కోసం అందుబాటులో ఉంచామన్నారు. రోబోటిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రయోగశాలతో పాటు అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రయోగశాలలపై విశాఖ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సెమ్స్‌తో గీతం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. వృత్తి నిపుణులుగా రాణించడానికి, పారిశ్రామిక అవసరాలను తెలుసుకోవడానికి ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ వంటి శాఖల అవసరం ఉందన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎలిజిబెత్ రాణి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎమ్.ఆర్.ఎస్.సత్యానారాయణ, ఫ్యాకల్టీ సలహదారు డాక్టర్ ఆర్.పద్మిని, విద్యార్థిశాఖ అద్యక్షుడు పాల్గోన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## గంటా దిష్టి బొమ్మ దగ్ధంపై టీడీపీ నాయకుల ఫైర్

భీమునిపట్నం: మాజీ మంత్రి గంటా.శ్రీనివాసరావు దిష్టి బొమ్మల్ని తగులబెట్టడం పై తెలుగు తమ్ముళ్ళు మంత్రి అవంతీ. శ్రీనివాసరావు పై మండి పడుతున్నారు.భూకబ్జాదారుడు గంటా అంటూ తగరపువలస, పద్మనాభం,భీమిలీ లలో ర్యాలీలు నిర్వహించి గంటా దిష్టి బొమ్మను దగ్ధం చేసిన విషయంపై తెదేపా నాయకులు భీమిలిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అశాంతి పరిపాలన కొనసాగుతుందని ఇంతవరకు ఓటమినెరుగని నేతగా మాజీమంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు కి మంచిపేరు ఉందని, రాజకీయాల్లో ఉంటూ చాలా హుందాగా వ్యవహరించారని, ఎప్పుడూ ఎటువంటి రివెంజ్ రాజకీయాలకు పాల్పడకుండా కేవలం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పనిచేశారని గంటా నూకరాజు చెప్పారు . ప్రస్తుత మంత్రివర్యులు అవంతి శ్రీనివాసరావు గంటా శ్రీనివాసరావు ని దారుణంగా విమర్శించారని, తిరిగి వారే మాజిమంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు దిష్టి బొమ్మను తగరపువలస, ఆనందపురం మరియు పద్మనాభం లొనే తగులబెట్టడం శోచనీయమని, నేను తలచుకొంటే విశాఖపట్నం జిల్లాలో తిరగనివ్వనని చెప్పడం దేనికి సంకేతమని అన్నారు, మాజీమంత్రి వర్యులకే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్యులకు ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవాలని తెలియజేసారు. రాజకీయాలు చేసుకోవచ్చని కానీ అభద్రతా భావంతో పరిపాలన ఉండకూడదని మా పార్టీ తరపున విలేకరుల సమావేశం అనగానే పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ చేసి అనుమతులు తీసుకోవాలని అంటున్నారు, మరి మాజీమంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు దిష్టిబొమ్మను తగులబెట్టేటప్పుడు వై.సి.పి.నాయకులు అనుమతులు తీసుకొని చేశారా అని గంటా నూకరాజు ప్రశ్నించారు. వారికో రూల్ మాకొక రూల్ వర్తిస్తుందా ఏంటి ఈ రాజకీయమని అన్నారు. మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడై మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టిన అవంతి శ్రీనివాసరావు గంటాను విశాఖ లో తిరగివ్వబోనని అని బెదిరించడం అతని అహంకారానికి నిదర్శనమని అన్నారు.

దీనిని పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి తామే ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాల్సి ఉండగా అధికారపార్టీ రొడ్లెక్కడంపై ప్రజలు ముక్కున వేలేసుకున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే అభివృద్ధి చేసిన గంటాకు దీటుగా భీమిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి తనని తాను నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పద్మనాభం పార్టీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్ మాట్లాడుతూ అవంతి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు ఇద్దరూ అన్నదమ్ముల్లా రాజకీయాల్లో ఉండేవారని, ఇద్దరిమధ్య మంచి అభిప్రాయం ఉండేదని కాని మీ ఇద్దరిమధ్య ఏమైందో తెలియదుగాని అభద్రతా భావంతో ఒకరిమీద మరొకరు విమర్శలు చేసుకోవడం వలన మంచి అభిప్రాయం కాదని,ఇలాంటివి లేకుండా చూసుకోవాలని అభిప్రాయ పడ్డారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గంలో సుమారుగా 30 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశారని అన్ని వర్గాలను కలుపుకుంటూ ఎటువంటి విభేదాలు లేని మచ్చలేని నాయకుడుగా పేరు తెచ్చుకున్నారని, మీరు కూడా అభివృద్ధి లో పోటీపడాలి గాని విమర్శలు చేయడం తగదని అన్నారు.

పద్మనాభం సీనియర్ నాయకులు దామోదరం మాట్లాడుతూ ప్రశాంతమైన భీమిలి నియోజకర్గంలో ఎటువంటి కాంట్రవర్సీ లేని రాజకీయాలు చేయాలి గాని గ్రూప్ రాజకీయాలు, వర్గాలను ప్రోత్సహించడం చేయకూడదని, పార్టీల కతీతంగా పరిపాలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్, వాడమొదలు సత్యారావు, రాజగిరి రమణ, యానాపు శ్రీనివాసరావు, గండిబోయిన. పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ప్రకటన నెం. eT-DEE-Chg-WAT-124-2019
పని పేరు: 4 ఏసి కోచ్‌లకు పైబడి ఉన్న రైళ్ళ కొరకు దారిలో (మార్గ మధ్యలో) ఏసి మెకానిక్ విధులు ఎస్కార్టింగ్, ఆపరేషన్ మరియు ట్రబుల్ 18 నెలలు కాలం పాటు నిర్వర్తించుట.
పని విలువ సుమారు: ₹ 55,79,415.20, బయానా: ₹ 1,11,600/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 24.09.2019న 1500 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
సీనియర్ డివిజనల్ మెకాకల్ ఇంజనీరు, వాల్తేరు
PR-344/K/19-20

# విజయభాను

## సంపాదకీయం

### మానసిక చైతన్యం కలగాలి

ఉత్తరప్రదేశ్‌లో లైంగిక దాడి బాధితురాలి కుటుంబాన్ని వెంటాడి వేధిస్తున్న తీరు దిగ్భ్రాంతికరంగా ఉన్నది. తమపై ఎమ్మెల్యే లైంగికదాడికి పాల్పడ్డాడని ఉన్నావ్‌కు చెందిన ఒక బాలిక ఆరోపించిన నాటినుంచి ఆమె కుటుంబంపై దాడులు సాగుతూనే ఉన్నాయి. ఆదివారం ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని ఒక ట్రక్కు గుద్దుకోవడంతో ఆ బాలిక బంధువులు, ఈ కేసులో కీల క సాక్షులు అయినట్టి ఇరువురు మహిళలు మరణించారు. బాలిక, ఆమె న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు. ఆమె పక్కటెముకలు, కంటెబొక్క, కాలు, చేయి విరిగిపోవడంతో పాటు ఒళ్ళంతా తీవ్రగాయాలై వెంటిలేటర్‌పై విషమ పరిస్థితిలో ఉన్నది. నెంబర్ ప్లేట్‌పై నల్లరంగు పూసిన ట్రక్కు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడాన్ని బట్టి ఆ బాలికను, ఆమె కుటుంబాన్ని నిర్మూలించడానికి కుట్ర పన్నారని తెలిసిపోతూనే ఉన్నది. తమ కుటుంబాన్ని నిర్మూలిస్తామని నిందితుడి బంధువులు హెచ్చరించినట్టు బాలిక కుటుంబం ఆరోపించింది. అయినా పోలీసులు మొదట సాధారణ ప్రమాదం అన్నట్టుగానే మాట్లాడారు. కానీ ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండటంతో సీబీఐ దర్యాప్తు చేస్తుందని అంటున్నారు. ట్రక్కు యజమాని రుణం చెల్లించలేకపోవడం వల్ల నెంబర్ ప్లేట్‌ను మలిపేసుకున్నాడని అప్పటికప్పుడు ఒక కథనాన్ని ప్రచారంలో పెట్టారు. ఈ లైంగికదాడి కేసు దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో బాలిక కుటుంబానికి భద్రతను ఏర్పాటు చేశారు. కానీ ప్రమాదం జరిగినప్పుడు భద్రతా సిబ్బంది ఆమె వెంట లేకపోవడం ఆశ్చర్యకరం. ఉత్తర ప్రదేశ్‌లో గూండాలను నిర్మూలిస్తున్నామని చెప్పుకుంటూ మూడు వేలకు పైగా ఎన్‌కౌంటర్లు జరిపించిన ఘనత ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌ది. రాజకీయాలకు- నేరస్థులకు విడదీయరాని సంబంధం ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అండర్ ట్రయల్స్‌ను పట్టుకొని హతమార్చడం వల్ల ఫలితం ఉంటుందా? ఈ నెల 15వ తేదీన ఒక విశ్వహిందు పరిషత్ నాయకుడిని గుర్తుతెలువని వ్యక్తులు కాల్చివేశారు. ఆ మరుసటి రోజే ఒక సమాజ్‌వాది పార్టీ నాయకుడిని ఇదే విధంగా హతమార్చారు. చట్టబద్ధ పాలన లోపిస్తే బలవంతుల రాజ్యం ఏర్పడి, బలహీనులకు భద్రత లోపిస్తుంది. మరి ఆదిత్యనాథ్ ప్రభుత్వం చట్టంతో నిమిత్తం లేనట్టు వ్యవహరించడం వల్ల సామాజిక అసమానతలు ఎక్కువగా ఉన్న యూపీలో సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మరి ఆయన పార్టీలోని ఎమ్మెల్యే జరిపిస్తున్న ఈ దాడుల సంగతేమిటి? ఉన్నావ్‌లోని లైంగికదాడికి గురైన బాలిక కుటుంబం ఎదుర్కొంటున్న దౌర్జన్యాలను గమనిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా అనే సందేహం కలుగుతుంది. గత ఏడాది- ఈ బాలికకు ఉద్యోగం ఇప్పిస్తామని బీజేపీకి చెం దిన ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగర్ నివాసానికి తీసుకుపోయారని, అక్కడ ఆమెపై లైంగిక దాడి జరిగిందనేది ఆరోపణ. ఎమ్మెల్యే కుల్‌దీప్ సింగ్‌పైనే లైంగికదాడి జరిపిన ఆరోపణ ఉన్నది. యూపీలో చట్టబద్ధ పాలన ఉంటే, ఆమె ఆరోపణలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగాలె. కానీ మొదట పోలీసులు ఆమె ఫిర్యాదును స్వీకరించడానికే నిరాకరించారు. ఆ తర్వాత దర్యాప్తు సరిగ్గా జరుగకపోగా, బాధితులపైనే దాడులు మొదలయ్యాయి. ఒక దశలో బాధితురాలైన బాలిక, ఆమె తల్లి ముఖ్యమంత్రి నివాసం ముందు ఆత్మాహుతి యత్నం చేశారు. బాలిక తండ్రిని తప్పుడు కేసులో ఇరికించి పోలీసుస్టేషన్‌లోనే ఎమ్మెల్యే బంధువులు తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ బాలిక తండ్రి పోలీసుల అదుపులో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడు. యూపీలోని బీజేపీ ప్రభుత్వం తమ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోవడాన్ని అలహాబాద్ హైకోర్టు తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా విమర్శలు రావడంతో ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఎమ్మెల్యేను అరెస్టు చేసి చేశారు. అయితే ఎమ్మెల్యే జైలులో ఉంటూనే, బయట ఆ బాధితురాలిపైన, ఆమె కుటుంబంపైనా దాడులు చేయిస్తున్నాడు. దీనిని బట్టి రాష్ట్రంలో గూండాలను అంతమొందిస్తామంటున్న ఆదిత్యనాథ్ ప్రభుత్వ నిజాయితీ ఏపాటిదో తెలుస్తున్నది. దేశమంతా గమనిస్తుండగానే నిందితులు ఇష్టారాజ్యంగా సాక్షులను హతమార్చడాన్ని బట్టి యూపీలో బీజేపీ పాలన ఎంత గొప్పగా ఉన్నదో తెలుస్తున్నది. ఎక్కడైనా సామాజిక ఆర్థిక పరిస్థితిని బట్టి నేరాల సంఖ్య, స్వభావం ఉంటాయి. ఉత్తరప్రదేశ్‌లో దౌర్జన్యాలను అరికట్టాలంటే, ప్రజాస్వామిక పాలన ద్వారానే సాధించాలె. సమర్థవంతమైన, నిష్పాక్షికమైన పాలన అందించడంతో పాటు దీర్ఘకాలికంగా అక్కడి సామాజిక- ఆర్థిక పరిస్థితులలో మార్పులు తీసుకురావాలె. కానీ చట్టంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కూడా దాడులకు పాల్పడటం సమర్థనీయం కాదు. తాము మూడు వేల ఘటనల్లో కాల్పులు జరిపామని, అందులో 69 మంది నేరస్థులు మరణించారని, 838 మంది గాయపడ్డారని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ చెప్పుకున్నారు.



గ్రేటర్ విశాఖ 20వ వార్డు వెంకటపతిరాజు నగర్ కాలనీలో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు మాజీ కార్పొరేటర్ బుద్దల అనూరాధ, 20వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, జలడుగుల లక్ష్మీకాంత్, వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ఆంధ్రాయూనివర్సిటి డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ అండ్ మానేజ్మెంట్ స్టడీస్ ప్రొఫసర్ ఎ.నరసింహారావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాద్యాయ దినోత్సవం అనేది ఉపాద్యాయులకు ముఖ్యమైన రోజు అని సమాజంలో విద్యార్థులను ఉన్న తమైన స్థాయికి తీసుకు రాగలిగే శక్తి కేవలం ఉపాద్యాయులుకే ఉంటుందని సమాజంలో ప్రాముఖ్య మైన స్థానం ఉపాద్యాయులుదే నని కొనియాడారు.అదే విదంగా ఉపాద్యాయులు విద్యార్థులని మంచి ఆలోచనలోతో ముందుకు సాగెలా చూడాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎన్ వి గణేష్ మాట్లాడుతూ అందరి ఉపాద్యాయులుకు ఉపాద్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ జీవితంలో ఎవరిని గుర్తించు కున్నా గుర్తించుకోకపోయినా ఉపాద్యాయులను గుర్తించు కుంటారని అదే విదంగా విద్యార్థులు మనదేశానికి మంచి పేరు తీసుకు వచ్చేలా ఉపాద్యాయులు వారిని ప్రేరేపించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అవంతీ గ్రూప్స్ హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల.చంద్రశేఖర్,డైరెక్టర్ ఎడ్మిన్ ఎస్.వి.రాఘవరావు,వైస్ ప్రిన్సిపల్ అర్జునరావు కళాశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



భీమునిపట్నం: ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో హిందీ మాస్టర్ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్ కి విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఆరోజునే ఉపాధ్యాయుల దినోత్సవంగా భారతదేశం మొత్తంమీద చేసుకొనే పండగని, ఇలాంటి గౌరవం సర్వేపల్లి కి దక్కడం చాలా ఆనందించవలసిన విషయమని, దేశంలో కష్టపడి పనిచేసి దేశ సౌభాగ్యం కోసం పనిచేసిన ఎవరికైనా ఇటువంటి గౌరవం దక్కుతుందని దానికి ఉదాహరణ సర్వేపల్లి రాధాకృష్ణ ని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తినుండి దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అవలంబించారంటే ఆయన యొక్క కృషిని మనం అర్థం చేసుకోవచ్చని గంటా నూకరాజు తెలియ జేసారు. మీ అందరూ దేశం కోసం పోరాడిన వీరులను దీరులను స్మరించుకుని వారు చూపించునటువంటి మార్గంలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్ ని గౌరవించడం చాలా అభినందించవలసిన విషయమని, హిందీ ప్రచారంలో కృష్ణారావు మాస్టర్ యొక్క కృషి వెలకట్టలేనిదని, ఎంతోమందికి ఆదర్శ ప్రాయులుగా నిలిచిపోయారని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ట్రైనింగ్ టీచర్స్ పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



భీమునిపట్నం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యలయం ఆవరణ లో ఉన్న డాక్టర్ .సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైసిపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం భీమిలి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బింగి హరి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఇందులో జిల్లా అధికార ప్రతినిధి.ఎస్ కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, కొంద్రు రామసురప్పడు, బోని సంజీవ రావు, ప్రకాష్,, స్టూడెంట్స్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. ప్రభాకర్ నాయుడు, కొయ్య రామకృష్ణ రెడ్డి, వంశీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




విశాఖపట్నం : 11వ వార్డు సీతమ్మధార మినర్వా స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాద్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుటలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా

విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని ఉపాధ్యాయులు ను సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నిఖిత, కృష్ణరావు, డి.వి.యస్.రాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ నెలకోసారి అయినా నర్సీపట్నం వస్తే టీడీపీ ఖాళీ అవుతోంది

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం : లోకేష్ నెలకోసారి అయినా నర్సీపట్నం వస్తే నర్సీపట్నంలో టీడీపీ ఖాళీ అవుతోందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు సార్లు మంత్రిగా పని చేసిన అయ్యన్న సక్రమంగా పాలన చేయకపోవడం వల్లే గంజాయి విస్తరించిందన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వ్యవహారంలో అయ్యన్న నిర్లక్ష్యంగా ఉండటం వలనే ఆసుపత్రిలో కోటిన్నర నిధులు దోపిడి జరిగిందన్నారు. అయ్యన్న ఫ్లాట్ సింహం ముందు ఊడవద్దంటూ చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే గణేష్ ఆరోపించారు. సింహం ముసిలిదైపోయిందని, అందుకు ప్రజలు సింహాన్ని ఓడించారని ఎద్దేవా చేశారు. అయ్యన్న ప్రవర్తపై మాజీ ఎమ్మెల్యే కృష్ణమూర్తిరాజు ఫిర్యాదుతో స్థానిక ఎన్నికల్లో ఆరేళ్ల పాటు దూరంగా ఉంచిందన్నారు. బుధవారం జరిగిన టీడీపీ బహిరంగ సభలో పోలీసులను విమర్శించడం రౌడీయిజం కాదా అని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి ప్రజావ్యతిరేకంగా చంద్రబాబునాయుడు చేసింది తుగ్లక్ పాలన కాదా అని లోకేష్‌ను విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు మరింత తక్కువ ధరకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం కొత్త ఇసుక పాలసీని అమల్లోకి తెచ్చిందన్నారు.

## ఎమ్మెల్యేపై దాడి అమానుషం




రోలుగుంట : ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై దాడి చేయడం అమానుషమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, నాయకులు గుడాల రాజులు అన్నారు. గురువారం రోలుగుంటలో కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిరంజీవి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 73 ఏళ్లు గడుస్తున్నా దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వినాయకుని దర్శించుకోవడానికి వెళితే అక్కడ ఉన్న కొంత మంది అగ్రకులస్తులు వినాయకుని దర్శించుకోవడానికి వీల్లేదంటూ కులం పేరుతో దూషించి ఒక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అవమానపరచడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఒక ఎమ్మెల్యేకే ఇలాంటి అవమానం జరిగితే సామాన్య దళిత మహిళల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దాడులకు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 7న తాండవ రైతులతో సమావేశం

నాతవరం : తాండవ రిజర్వాయర్ నీటి విడుదలపై చర్చించేందుకు ఈ నెల 7వ తేదీ శనివారం ఆయకట్టు రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తాండవ డిఈ రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు శిక్షణ భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 360 అడుగుల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ నీరు ఖరీఫ్‌కు సరిపోదని వివరించారు. అయితే రానున్న రోజుల్లో వర్షాలు కలిసే వస్తే ఖరీఫ్‌కు నీరు డోకా ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో రైతులందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని నీటి విడుదల పై ఓ నిర్ణయానికి వస్తామన్నారు.

రైతులంతా సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

## ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్‌గా నీలవేణిదేవి

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్‌గా డాక్టర్ నీలవేణిదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆసుపత్రి సూపరిండెంటెంట్‌గా డేవిడ్‌వసంత్‌కుమార్ వ్యవహరించారు. ప్రస్తుతం ఇక్కడ నూతన సూపరిండెంటెంట్ చిన్న పిల్లల వైద్యులు అయిన నీలవేణిదేవిని నియమితులవ్వడంతో ఆమె బాధ్యతలు చేపట్టారు.



## జిల్లా పరిషత్ స్కూల్ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాలు



అన్నవరం......తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు గురుపూజోత్సవమును పురష్కరించుకొని గురువారం ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్థులు అందరూ కలసి పాఠశాల తెలుగు పండితులు శ్రీమతి శాదను పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేసుకొని ఆమెకు పూల మాలలు వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు రెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయులు అందరినీ విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రెడ్డి మాట్లాడుతూ భారతరత్న డా.సర్వేపల్లి.రాధాకృష్ణ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు.అదేవిధంగా పిల్లలు అందరూ పాఠశాల ఉపాధ్యాయులు అందరి గురించి చాలా చక్కగా బోధించి వారి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో శర్మ,రవి మాష్టారు,ప్రసాద్, సతీష్,రమేష్, సీతామహాలక్ష్మి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 39 వార్డులో అన్నసమరాధన



విశాఖపట్నం : వినాయక నవరాత్రి మహోత్సవములు పురస్కరించుకుని 39వ వార్డు మాధవధారలో ప్రిన్స్ యూత్ వినాయక స్వామి వారి పందిరికి వెళ్లి స్వామి వారిని దర్శించుకొని, మాధవధారలో కోదండరామ కమిటి మరియు గాంధీనగర్ లో,ఆది ఆంధ్ర సేవా సంఘం ఆధ్వ ర్యంలో జరిగిన అన్నసమరాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో 39వార్డు అధ్యక్షురాలు పి.సునీత,రేయ్యి వెంకటరమణ,పైడి శ్రీను,పైడి ప్రతాప్,నంభాల్లా ఈశ్వరావు, రాజేష్,సుమతి, దమయంతి,లక్ష్మి,శివాజీ,జగదీష్,సంతోష్,39 వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19. పరీక్ష తేది : ఏప్రిల్/మే. 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

# నేడు భరణికంలో శేఖర్ జన్మదిన వేడులు

పరవాడ : పరవాడ మండలము భరణికము గ్రామంలో మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకులు తన స్వగ్రహంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశామని నిర్వా హకులు గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరవుతారని తెలిపారు. మండ లములో గల నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.





పోషకాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజరు చంద్రమ్మ, ఏయయం చింతలి, అంగవాడీ వర్కర్ వరలక్ష్మి

# వైఎస్సార్ బీమా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో వైఎస్సార్ భీమా చెక్కులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని సబ్బవరం మండలంలో 13 మందికి రూ.12, 40,000లు చెక్కులు పంపిణీ చేసారు. రావలమ్మ పాలెం జామి పైడితల్లమ్మకు 30వేల రూపా యలు, చిటిమరెడ్డి రామదాసుకు 30వేల రూపాయలు, పెదగొల్లల పాలెంకు చెందిన రుక్మిణికి 30వేల రూపాయలు చెక్‌ను, బొది వలస గ్రామానికి చెందిన కోటమ్మకు 2 లక్షలు రూపాయలు చెక్కును సబ్బవరంనకు చెందిన వి.సన్యాశిరావుకు 30వేల రూపాయలు చెక్కును, గొటివాడ గ్రామానికి చెందిన బొండా రమణకు 2 లక్షల రూపాయలు చెక్కును, అసకపల్లి గ్రామానికి చెందిన పైడమ్మకు 30వేల రూపాయలు, అయ్యన్న పాలెం గ్రామానికి చెందిన మమతకు 30వేల రూపాయలు, టెక్కలిపాలెంనకు చెందిన గొల్లి రాజేశ్వరికి 2 లక్షలు రూపాయలు చెక్కును, వంగలి గ్రామా నికి చెందిన వి.పరిమళకు 2 లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన బాధిత కుటుంబాలకు వైఎస్సార్ భీమా ఆసరా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్య క్షులు కొటాన రాము, వనం అచ్చెం నాయుడు, తుంపాల అప్పారావు, సబ్బ వరపు ముత్యాల నాయుడు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, అప్పారావు, అప్పలరాజు, కర్రి బాబు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో ఉపాధ్యాయుల దినోత్సవం





నర్సీపట్నం: నర్సీపట్నం మండల స్థాయి ఉపాధ్యాయుల దినోత్సవం సెంటెన్స్ స్కూల్ పెదబొడ్డేపల్లి లో మండల విద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల విద్య శాఖ తర పున మండల విద్య శాఖాధికారిణి జి.సాయి శైలజ విశ్రాంతి ఉపా ధ్యాయులు ఎస్.సత్యనారారణ, జి.ఎ.జి.కుమార్ ని సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి పిఆర్టియు మండల నాయకులు వంహాలనాయుడు, రమేష్, ఏపీటిఎఫ్ నాయకులు యర్రా పాత్రుడు, సిఆర్పీలు రుత్తల రాజాచంద్ర, పూడి వెంకట్రావు, లోకేష్, రామలక్ష్మీ, అమ్రుత, ఎమ్ఆర్సీ స్టాఫ్ కళ్యాణి, సతీష్, భవాని, నాగమల్లి రాజా, దేవుళ్ళునాయుడు, పద్మలు పాల్గొన్నారు. వేములపూడి సరస్వతి ప్రైమరీఅండ్ హైస్కూల్లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.

**కేజిబివి ప్రత్యేకాధికారిణి భవానికి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు**

**మంత్రి, ఎంపీ, కలెక్టర్ ద్వారా బహూకరణ**

ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును నర్సీపట్నం మండలం వేములపూడి కేజీబీవీ ప్రత్యేక అధికారిణి కె.భవానికి దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవ మహోత్సవాల్లో అనకాపల్లిలోని ఏర్పాటుచేసిన కార్య క్రమంలో రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివసరావు, ఎంపీ బీవీ సత్యవతి, జిల్లా కలెక్టర్,ఆర్వీయం ప్రాజెక్టు ఆఫీసర్ చేతుల మీదుగా ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా కేజీబీవీ నుండి ఎంపిక చేసినం దుకు ఆనందంగా ఉందని ఆమె విజయ భాను ప్రతినిధికి తెలిపారు. ఇకపై మరింత బాధ్యత పెరిగిం దని మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వ హిస్తారని ఆమె అన్నారు.



# పెద్దాపురంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణం



పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం పెద్దాపురం పట్టణ ప్రధాన రహదారి నుండి కాకినాడకు కారులో పూర్తి భద్రతతో ప్రయాణించారు. ముఖ్యమంత్రి హోదాలో గతంలో ఒకసారి పెద్దాపురం పట్టణంలో ప్రత్యేకంగా రావడం జరిగినది. అయితే మాజీ ముఖ్య మంత్రి, అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షనేత హోదాలో, తొలిసారి పెద్దాపురం పట్టణంలో ప్రయా ణిస్తూ కాకినాడకు వెళ్ళడం జరి గింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో స్థానిక పాండవుల మెట్ట వద్ద చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం పలికారు. ఆయన కాన్వాయ్ నుండి తనను కలుసుకోవడానికి వచ్చిన వారికి ధన్య వాదాలు తెలిపి, అక్కడి నుండి కాకినాడలో జరుగనున్న టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి ప్రయాణమైనారు.

# గురువులకు ఘన సన్మానం



దేవరాపల్లి : మండల కేంద్రంలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిపారు. మండల విద్యా శాఖ, ఉపాధ్యాయలు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని పది మంది ఉత్తమ ఉపాధ్యాయలును ఎంపిక చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లడుతూ ప్రతి ఒక్కరికీ విద్యనందించిన ఉపాధ్యాయదు అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గురుపూజ్యాలు డా "సర్వేపల్లి రాధాక ృష్ణ చిత్ర పటానికి పలువురు పులమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.రమేశ్‌బాబు, మండల విద్యా శాఖ అధికారి సి.హెచ్.రవీంద్ర బాబు ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయిలో ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక**

దేవరాపల్లి మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ఉపాధ్యాయుల సంఘల నాయకులతో పాటు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, విద్యాశాఖాధికారి రవీంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు .జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారిలో దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.పాండురంగారావు, కె.రామ్, తారువ ప్రాథమిక పాఠశాలకు చెందిన జి.టి.సూరిబాబు, బోయల కింతాడకు చెందిన కె .దండునాయుడు, కొత్తపెంట చెందిన దొగ్గ కృష్ణ మూర్తిలు గురువారం జిల్లా కలెక్టరు వినయ్ చంద్ చేతుల మీదుగా వీరు ఉత్తమ అవార్డులు స్వీకరించారు.

# ఎస్‌వికె జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సెలబ్రేషన్స్





విశాఖపట్నం : ఎస్‌వికె జూని యర్ కాలేజ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే మరియు ఫ్రెషేర్స్ డే ను గురువారం వుడా కల్యాణ మండ పంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈరోజు చాలా పవిత్ర మైన రోజుఅని,భారత మొదటి ఉపరాష్ట్రపతి మరియు రాష్ట్రపతిగా భారతరత్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపా ధ్యాయులు ను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక యార్డు ప్రారంభోత్సవం

- ఇసుక టన్ను 375 రూపాయలే - రవాణా చార్జి కిలో మీటరుకు 4.90 పైసలు
- ఇసుక అక్రమ నిల్వ వుంచిన వారిపై పిడి యాక్ట్
- మర్రిపాలేం వద్ద ఇసుక యార్డును ప్రారంభోత్సవం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు





విశాఖపట్నం : ఇసుక టన్ను 375 రూపాయలకే ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇ-మర్రిపాలెం వద్ద ఇసుక విక్రయించే యార్డును ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక యార్డులు విశాఖలోని ముడసర్లోవ, గాజువాక మండలం, అగనంపూడి మర్రిపాలెంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతికి ఈ ప్రభుత్వంలో తావులేదన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటు విధంగా తక్కువ ధరకు ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇసుక టన్నుకు 375 రూపాయిలకు ప్రభుత్వం నిర్ణయించిందని, రవాణాఛార్జి కిలో మీటరుకు 4.90 పైసలుగా నిర్ణయించినట్లు తెలిపారు. విశాఖలో టన్ను ఇసుక రవాణాతో కలిపి 900 రూపాయిలుకు వస్తుందన్నారు. ఇసుక అక్రమ నిల్వ ఉంచిన వారిపై పిడి యాక్ట్ పెట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఆశ వర్కర్లకు మూడు వేలు నుంచి పది వేల రూపాయలు, పారిశుద్ధ్య కార్మికులకు 13 వేలు నుంచి 18 వేల రూపాయలకు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడమనేది కీలక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు, సౌకర్యాలు, అన్ని సమానంగా ఉంటాయన్నారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం ఇసుక విధానానికి కొత్తపాలసీ తీసుకువచ్చిందని వివరించారు. ఇసుక రవాణా ప్రతీ వాహనానంలో జిపిఎస్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రీచ్ నుండి స్టాక్ పాయింట్ కు, స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుకు వెళ్లేంత వరకూ వాహనాల్లో జిపిఎస్ ఉంటుందని చెప్పారు. విఎంఆర్డిఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విమానాశ్రయం డైరెక్టర్‌గా మొలకలపల్లి రాజకిషోర్ బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం : అంతర్జాతీయ విమానాశ్రయం డైరెక్టర్‌గా మొలకలపల్లి రాజకిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014లో విజయవాడ విమానాశ్రయం తొలి డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈయన హయాంలోనే అక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. అనంతరం 2015లో రాజమండ్రి విమానాశ్రయ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇతని నేతృత్వంలోనే రాష్ట్రంలోనే అతిపెద్ద రన్‌వే (3,165మీటర్లు) విస్తరణ జరిగింది. 6 పార్కింగ్ బేస్‌లు పూర్తి చేయడంతో పాటు, అక్కడి రైతులకు ప్రయోజనం కలిగించేందుకు వీలుగా కార్గో భవనాలను నిర్మించారు. ప్రస్తుతం జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్‌గా బాధ్యతులు చేపట్టారు. రాజకిషోర్‌ను విమానాశ్రయ పూర్వపు డైరెక్టర్ జి.ప్రకాష్‌రెడ్డి, ఇతర సిబ్బంది కలిసి అభినందించారు.

# ఈనెల 8వతేదీకి విద్యుత్ జూనియర్ లైన్ మెన్ నియామక పరీక్ష వాయిదా

విశాఖపట్నం : గురువారం జరగవలసిన విద్యుత్ జూనియర్ లైన్ మెన్ (గ్రేడ్ - ××) నియామక పరీక్షకు వర్షం కారణంగా తీవ్ర అంతరాయం ఏర్పడి నది. 405 మంది అభ్యర్థుల ఎంపిక పరీక్ష జరగవలిసి ఉండగా సుమారుగా 100 మంది అభ్యర్ధులుకు మాత్రమే పరీక్షలు జరిగినవి.

పై కారణం చేత తేది.05.09.2019 నాడు జరగవలిసిన జూనియర్ లైన్ మెన్ (గ్రేడ్ - ××) నియామక పరీక్షను తేది.08.09.2019 (ఆదివారం) నాటికి వాయిదా వేయడం జరిగినది. కావున తేది.05.09.2019 నాడు హాజరు కావలిసిన అభ్యర్థులు గమనించి తేది.08.09.2019 (ఆదివారం) నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ కాలేజ్) నందు ఉదయం 9:00 గంటలకు హాజరు కావలిసినదిగా మరియు తేది.06.09.2019 మరియు తేది.07.09.2019 న జరగవలిసిన జూనియర్ లైన్ మెన్ (గ్రేడ్ - ××) నియామక పరీక్షలో ఎటువంటి మార్పు లేదని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాం.

# పౌష్టికాహార లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్






సబ్బవరం : పిల్లలకు పౌష్టికాహారం లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం వారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అధికారి కె.ఎల్.ఆర్.కె. కుమారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన మెరుగైన ఆరోగ్యవంతంగా ఎదుగుతారని అలాగే తల్లి గర్భం దాల్చినప్పటి నుండి శిశువు జననం వరకు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టిన బిడ్డ బలంగా ఆరోగ్యవంతమైనటు వంటి శిశువు జన్మిస్తాడని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు అశ్రద్ధ చేయకుండా పౌష్టికాహార లోపం లేకుండా అంగన్వాడీ కార్యకర్తలు, డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం సామూహిక అన్నప్రసన్న కార్యక్రమం ఎమ్మెల్యే అధీప్‌రాజ్ చేతుల మీదుగా జరిగింది.తరువాత అంగన్వాడీ లు తయారు చేసిన వివిధ వంటకాలు పౌష్టికాహారాన్ని రుచి చూసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాల నాయుడు, తుంపాల అప్పారావు, వనం అచ్చెంనాయుడు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, మోపాడ అప్పారావు, కర్రి బాబు, వడ్డాది అప్పలరాజు, కాపుశెట్టి శేషు, బైలపూడి రామారావు, బలిరెడ్డి కనకరాజు, దాసరి నర్సింహులు, సబ్బవరపు నారాయణమూర్తి, టిశేఖర్, పరవాడ వెంకటరమణ, కోన సంజీవరావు, అధికార్లు ఎంపిడిఓ రమేష్‌నాయుడు, తహశీల్థార్ కె.రమాదేవి, డాక్టర్ కిశోర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ప్లాస్టిక్ కవర్లు నిషేధంపై ఎం.డీ.వో ఆదేశాలు

చోడవరం : చోడవరం పంచాయతీ పరిధిలోని ప్లాస్టిక్ కవర్లు అమ్మకం, వాడకంపై నిషేదాలు విధిస్తు స్థానిక మండల పరిషత్తు అభివృద్ది అధికారి దుర్గా శ్యామ్ సుందర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చోడవరం పంచాయతీ కార్యాలయంలో ఈవో పి.ఆర్.డి చైతన్య, పంచాయతీ ఈవో లవరాజు,శానిటరీ ఇనస్పెక్టర్ నారాయణరావుతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ప్లాస్టిక్ నిషేదం అమలుపై వివరించారు.

## ఎరుకునాయుడుపాలెం పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

### ప్రముఖ పారిశ్రామిక వేత్త భర్నికాన బాబూరావు



సబ్బవరం : మండలంలోని ఎరుకునాయుడు పాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలకు గురువారం వాటర్ ఫిల్టర్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త భర్నికాన బాబూరావు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆర్యోగం కొరకు వాటర్ ఫిల్టర్‌ను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసకపల్లి సత్యసాయి ట్రస్టు సభ్యులు కర్రి బంగారు నాయుడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఈపు అప్పలరాజు, మాజీ ఉప సర్పంచ్ రాపర్తి బాబూరావు, గవర సత్తిబాబు, మెల్లి కనక రాజు, పల్లా తాతారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పదవీ విరమణ చేసిన యేస్తరి రాణికి శాలువా కప్పి సన్మానిస్తున్న అనంతగిరి ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ

# లెక్చరర్ చిట్ల రాజుకి సీఎం చేతుల మీదుగా అవార్డు



నర్సీపట్నం : విశాఖ జిల్లా నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్న పెద్ద బొడ్డేపల్లి కి చెందిన చిట్ల రాజు కు జోనల్ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో లెక్చరర్ కు రావలసిన అవార్డు దక్కింది. కేవలం వృత్తి నైపుణ్యం ఆధారంగా ఇచ్చే ఈ అవార్డు వాస్తవానికి చాలా సీనియర్ లెక్చరర్లకు రావాల్సి ఉంది. ఇటీవలే లెక్చరర్ రాజు ఆంధ్ర యూని వర్సిటీ నుండి పీహెచ్డీ డాక్టరేట్ పొందిన సంగతి అందరికీ తెలిసిందే. అదే సమయంలో అత్యధిక సమా చారాన్ని సేవలను పాలిటెక్నికల్ విద్యా శాఖకు అందించినందుకు గాను జోనల్ స్థాయిలో ఈ ఉత్తమ లెక్చరర్ అవార్డును ఆయనకు అంద జేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంకేతిక శాఖ విద్య కమిషనర్ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతిభకు పట్టం కట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై బాధ్యత పెంచిందన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో తన విధులు నిర్వహిస్తానన్నారు. ఈయనకు సన్మానం చేసేందుకు తమ కళాశాల సిబ్బంది, బొడ్డే పల్లిలో పలు పాఠశాల సిబ్బంది తమ సంఘ సభ్యులు ఉబలాట పడుతున్నారు.

# పరవాడలో ఘనంగా భూలోకమాంబ పండుగ

## భారీ అన్నసమారాధన - విశేష స్పందన



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో గురువారము శ్రీశ్రీశ్రీ భూలోకమాంబపండుగ గురువారము అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అందరూ ఒకెసారి అమ్మవారి అలయం వద్దకు చేరుకుని పూజలు చేయడము ఏప్పటినుండో ఇక్కడ అనవాయితీ. అలాగే గురువారము పరవాడలోగల ప్రజలు అందరూ అమ్మవారి అలయం వద్దకు చేరుకోని పూజలు చేశారు. ముందుగా వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, మాజీసర్పంచ్ చుక్క రామునాయుడు, వైసిపిమండల పార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,పైల పోతినాయుడు, పోతలఅప్పలనాయుడు, బండారురామారావు, పైలహరేష్, పైల టివి అప్పారావు, చుక్కసన్యాశిరావు,కూండ్రపు సీతారామయ్య, పైల అప్పలనాయుడు, పైల నరేష్ తథితర్లు అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేకపూజలుచేసారు.అనంతరము మద్యహ్నం ఏర్పాటుచేయబడిన బారీఅన్నసమారాధనకు ప్రజలువద్దనుండి విశేషస్పందన లబించింది. గ్రామంలో గల ప్రజలుఅందరూ ఈఅన్నసమారాధనలో పొల్గోనీ అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రము అమ్మవారి ఘటాలును గ్రామపురవీదిల్లో పలు సంస్కృతి కార్యక్రమాలుతో అనుపోత్సవము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గండిగోవింద, గండిఈశ్వరావు, చిరికిఅప్పారావు మరియు అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత గణనీయంగా అభివృద్ధి చెందాలి

## శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు



పెద్దాపురం : భారతదేశంలో యువత జనాభా గణనీయంగా ఉందని శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిటిడిసిలో తూర్పుగోదావరి జిల్లా సెట్రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,సెట్రాజ్ సిఇఓ విజయ భాస్కర్,మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, వివేకానందుని చిత్ర పటానికి పూలమాలవేసి రాష్ట్ర స్థాయి యువజన సమైక్యతా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ జనాభాలో యవత గణనీయంగా ఉన్నారని, వారికి చైతన్యం కల్పించడానికి యువజన సమైక్యతా శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.మన కదలికి ఒక చైతన్యం ఇస్తుందని, కొత్త ఆలోచనలు ప్రేరేపిస్తాయని, కలయికను తీసుకొస్తుందని తెలిపారు.యువత చైతన్యం తెచ్చుకుని ప్రతీ అంశాలను గ్రహించుకుని సమాజానికి ఉపయోగ పడే వ్యక్తిగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప మాట్లాడుతూ ప్రాంతాలు, సాంప్రదాయాలు వేరైనా జాతీయ భావం ఒకటేనని తెలిపారు.యువత క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి సమాజం పట్ల మంచి భావన కలిగి ఉండాలని అన్నారు.సెట్రాజ్ ఆధ్వర్యంలో యువజన సమైక్యతా శిబిరాలు రాష్ట్రంలోని 12 జిల్లాల యువతీ యువకులు పాల్గొని, ఐదు రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో సంపూర్ణమైన పరిజ్ఞానాన్ని, ప్రాంతాల మధ్య స్నేహ బాంధవ్యాలను యువత పొందవచ్చునని అన్నారు.ప్రాంతాల మధ్య ఉన్న భౌగోళిక పరిస్థితులు, అక్కడ ఉన్న నాగరికత ఈ శిబిరంలో తెలియజేయడంజరుగుతుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో ఉన్నత విద్య చదివిన నైపుణ్యత లేని కారణంగా ఇంటర్వ్యూలో యువత సమస్యలు ఎదుర్కొంటున్నారని,ప్రతీ ఒక్కరూ స్కిల్ డెవెలప్మెంట్ అలవాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సిఇఓ విజయ భాస్కర్ మాట్లాడుతూ 5 రోజుల పాటు నిర్వహించబడుతున్న యువజన సమైక్యతా శిబిరానికి రాష్ట్రంలోని 12 జిల్లాల నుండి277 మంది యువతీ యువకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు అన్న వరం వయా తొండంగి మీదుగా, ఉప్పాడ మరియు కాకినాడ బీచ్ సందర్శన ఏర్పాటు కూడా చేశామని చెప్పారు.ఈ శిబిరానికి అనంతపురం జిల్లా నుండి 25,చిత్తూరు 21,తూర్పు గోదావరి 18,గుంటూరు 24,కడప 26,కృష్ణా21,కర్నూలు20,నెల్లూరు 22,ప్రకాశం26, శ్రీకాకుళం26,విశాఖ 26,పశ్చిమ గోదావరి నుండి 21 మంది యువతీయువకులు పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో కాశీ విశ్వనాధం,సెట్రాజ్ సిబ్బంది, వివిధ జిల్లాల నుండి వచ్చిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి




విశాఖసిటీ : బీచ్ రోడ్ సంఘం కార్యాలయంలో గురు వారం ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర చాలా వెనుకబడి ఉందని, అందులోనూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి నోచుకోక వలస జీవుల జిల్లాగా ఉన్నటువంటి జిల్లా కు మొట్ట మొదటిగా విచ్చేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడానికి వస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్దాన ప్రాంతం అంటే మత్స్యకార గ్రామాలు సమూహం అని తెలియజేస్తూ, ఉద్దాన ప్రాంతంలో మత్స్యకారులను ప్రజలను ఆదుకోవడానికి 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ను సుమారు 50 కోట్లతో శంకుస్థాపన చేయటానికి రేపు రావటం, కిడ్నీ వ్యాధి బారిన పడిన మత్స్యకారులకు, ప్రజలకు ఆరోగ్య భృతి కింద పదివేల రూపాయలు మంజూరు చేయటం ఈ ప్రాంత ప్రజల గుండెల్లో జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. పాకిస్తాన్ జైలులో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన మత్స్యకారులు 23 మంది ఇప్పటికీ జైల్లో ఉన్నారని, వారిని భారతదేశానికి తీసుకు వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు గా రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి భారత రాయబార కార్యాలయం ద్వారా పాకిస్తాన్ రాయబారి కార్యాలయం తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వారి విడుదలకు కృషి చేస్తున్నందుకు వారి కుటుంబాలు తరపున మరియు మత్స్య కారుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరలోనే వారందరూ భారతదేశానికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వేట విరామ సమయంలో ఇచ్చే జీవనభృతి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 25 కేజీల బియ్యం తో ప్రారంభమైందని, దానిని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది వేల రూపాయలకు పెంచారని, గత ప్రభుత్వ హయాంలో వేటకు ఉపయోగించే డీజిల్ పై సబ్సిడీని పెంచుతూ జి.ఓ విడుదల చేశారని కానీ రాష్ట్రంలో మత్స్యకారులకు ఎవరికి కూడా సబ్సిడీ డబ్బులు అందలేదని, డీజిల్ పై లీటర్ కు తొమ్మిది రూపాయలు సబ్సిడీ ఇస్తున్నట్లు సీఎం ప్రకటన చేశారని దానిపై వెంటనే జీవో విడుదల చేసి సబ్సిడీ డబ్బులు మత్స్యకారులకు అందే విధంగా కృషిచేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం లో మత్స్యకారుల అవసరాల నిమిత్తం ప్రతి జిల్లా కేంద్రంలో మత్స్యకార భవన్ లో ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురపతి నరసింగరావు కోరారు. సముద్రతీర ప్రాంతం మరియు నదీ పరివాహక ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడం వలన మత్స్య సంపద నశించిపోతుందని తద్వారా మత్స్యకారుల అందరూ కూడా జీవనోపాధిని కోల్పోతున్నారని తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం లో భాగంగా తీర ప్రాంతంలో ఏర్పాటు చేసే పరిశ్రమలలో స్థానిక మత్స్యకారులు అందరికీ 75% ఉద్యోగాలు కల్పించే విధంగా కార్యాచరణ రూపొందించి మత్స్యకారులకు జీవన ఉపాధి కలిగే విధంగా కృషి చేస్తారని కోరుకుంటూ ప్రజా సంకల్ప యాత్ర లో ముఖ్యమంత్రి గారు మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ఈ రాష్ట్రంలోని మత్స్యకారుల అందరి తరపున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్, ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు, కోశాధికారి గణగళ్ళ కామేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో టీచర్స్‌డే వేడుకలు



విశాఖసిటీ : స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో టీచర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలను వేసి సత్కరించారు. అనేకమంది ఆయన మన దేశానికి రాష్ట్రపతిగా, ఉపాధ్యాయుడుగా ఎనలేని సేవలను అందించారని, ఆయన పుట్టినరోజును ఆయన గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ అన్నారు.

అనంతరం కళాశల క్రీడావిభాగాధిపతి సీనియరం ఫ్యాకల్టీ మెంబరు కళాశాలలో 37 సం॥రాలుగా పనిచేస్తున్నారని, ఆమె ఎన్ఎస్ఎస్‌కు కూడా విశేష సేవలను అందించి, అవార్డును పొందారని డా.పి.కె.జయలక్ష్మి ప్రశంసించారు. కళాశాల అధ్యా పక బృందం ఆమెను దుశ్శాలు వతో సత్కరించి ఆమె అందించిన సేవలను కొని యాడారు. అనం తరం కళాశాల అధ్యాపకులు, రమణి, డా.శేషు లత, డా.పి.జయ లక్ష్మిలను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.



# నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో

# ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



నర్సీపట్నం : సిడిపిఓ జీ.వీ.రమణి ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలోని పలు సెంటర్లలో అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు ఘనంగా నిర్వహించారు. వేములపూడి గబ్బాడ సెక్టార్లలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులను, ఆరోగ్య శాఖ సిబ్బందిని సమన్వయపరచి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగే ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో వాటి వల్ల ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్‌వైజర్ చంద్రమ్మ, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వరచక్రవర్తి సంగీతోత్సవంలో అలనాటి తారామణులలా అలరించడానికి సిద్ధమవుతున్న మహిళామణులు



విశాఖపట్నం: అలనాటి మేటి సంగీత దర్శకులు జయంతి ని పురస్కరించుకుని స్వరచక్రవర్తి సంగీతోత్సవం మరియు జాతీయ పురస్కార మహోత్సవం సందర్భంగా సంగీత దిగ్గజాలు శ్రీ కోటి, మరియు సింగర్ మనో గారు విశాఖ విచ్చేస్తున్న సంగతి విదితమే. ఇందులో భాగంగా ఒక ప్రత్యేకమైన రౌండ్ లో అలనాటి పాత నటీమణులు ఎలా ఉండేవారో నేటి తరానికి చెప్తూ ఒక వినూత్నమైన కార్యక్రమం చేపడ్తున్నారు.

వీ టీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు. వివిధ కాంటెస్టులలో విజేతలైన మహిళామణులకు మేలుకవులతో కూడిన శిక్షణ మమతా అందిస్తున్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 7 న సిరిపురం గురజాడ కళాక్షేత్రం లో జరుగుతుందని ఆయన అన్నారు.

## సర్వేపల్లి సేవలు చిరస్మరణీయం




గాజువాక: ఉపాధ్యాయులు భాద్యత యుతంగా వ్యవహరించి సమాజమేలుకు తోడ్పాడాలని ప్రముఖ సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి పేర్కొన్నారు. గురువారం భారత తొలి ఉపప్రధాని,భారత రెండోవ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించుకొని, ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా విశాఖ పబ్లిక్ లైబ్రరీలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సన్మూర్తి పాల్గొని మాట్లాడుతూ భారత తొలి ఉపప్రధాని, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆయన జయంతిని ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయ వృత్తి ఎంతోపవిత్రతతో కూడికున్నదని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నవారు పదిమందికి ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డులను ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ గణేష్‌బాబ్జి, టీచర్స్ యూనియన్, ఎస్సీ,ఎస్టీ నాయకులు సింహాచలం, సంస్థ నిర్వాహాకులు కృష్ణమూర్తి తదతరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయిని శివజ్యోతికి ఘనసత్కారం




గాజువాక: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మహాత్మా, మదర్‌తెరిసా ట్రస్టు అధ్యక్షులు జగారపు శ్రీను ఆధ్వర్యంలో జీవీయంసీ 61వ వార్డు సనత్‌నగర్ ఎం.పీ.పీ స్కూల్లో ఉపాధ్యాయినిగా కొనసాగుతున్న శివజ్యోతిని గురువారం ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్చానిచ్చి, శాలువకప్పి, మెమెంటోతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా జగారపు శ్రీను మాట్లాడుతూ ఎంపీపీ పాఠశాలలో ఎంతో మందికి విద్యాబోధనలను చేసి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారని ఉపాధ్యాయిని శివజ్యోతిని కొనియాడారు. విధ్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అటువంటి పాత్రను పోషించి, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఉపాధ్యాయిని శివజ్యోతిని సత్కరించడం ఆనందంగాఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, అభిషేక్, తేజ,శ్రీకాంత్, వాసు, ప్రసన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబురాజు సమక్షంలో టిడిపి నుండి వైసిపిలో చేరికలు



అచ్యుతాపురం :యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు), డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) సమక్షశీలో గురువారం స్థానిక పార్టీ కార్యలయంలో మల్లవరం , నరేంద్రపురం , చోడపల్లి గ్రామాల నుండి పలువురు వైసిపిలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే కన్నబాబురాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు .పార్టిలో చేరినవారిలో పిన్నంరాజు లక్ష్మి ప్రసాద్ రాజు , రావి శోభన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ , వడిశల శ్రీనువాసరావు , కర్రి అప్పారావు , గండిబోయిన వెంకట్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ఇంటి స్థలాల దరఖాస్తులు తనిఖీ నిర్వహించిన ఆర్డీఓ

రావులపాలెం: గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఎంపిక చేసి తమ విధులను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీఓ బివి రమణ ఆదేశించారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎమ్‌డి యూసఫ్ జిలాని ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ, హౌసింగ్ సమావేశానికి ఆర్డీఓ రమణ హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లకు అందజేసిన ఇంటి స్థలాల దరఖాస్తులపై విఆర్‌ఓలు, హౌసింగ్ అధికారులు సంయుక్తంగా ఇంటింటికి వెళ్ళి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఎంపిక చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఈఈ ఎన్. గణపతి, ఆర్ఐలు ఇబ్రహిం, బాలజి, విఆర్‌ఓలు లక్ష్మిపతిరాజు, రవి శంకర్, విశ్వనాధం, సూర్యకాంతం, వెంకటేశ్వరరావు, హుస్సేన్, గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శనీయుడు డా॥ సర్వేపల్లి

రావులపాలెం: స్థానిక సిద్దార్ధ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డైరెక్టర్ కె. ముల్లారావు అధ్యక్షతన డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ముల్లారావు మాట్లాడుతూ ఒక సామాన్య ఉపాధ్యాయునిగా జీవితాన్ని ఆరంబించి, రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా సేవలందించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆదర్శవంతమైన సమాజాన్ని రూపొందించగల వ్యక్తి రాధాకృష్ణ అని, అందుకే ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని ఏఓ ప్రభాకరరెడ్డి అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అర్‌డిఒను కలిసిన పరవాడ తహశీల్దార్



పరవాడ:నూతనంగా బాద్యతలు స్వీకరించిన అర్ డి ఒ కిషోర్ ను పరవాడ తహశీల్దార్ పొన్నాడ వరహలక్ష్మి నరశింహ గంగాదర్ రావు గురువారము పుష్పగుచ్చము అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు.

## నేడు స్కిల్ కనెక్ట్ డ్రైవ్

నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈ నెల 6న నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌కు దీవీస్, ల్యాబ్స్ కంపెనీ హాజరు అవుతాయన్నారు. ఈ స్కిల్ కనెక్టు డ్రైవ్‌కు హాజరయ్యే యువకులు బయోడేటాతో పాటు ఒరిజినల్స్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. 10, ఇంటర్, డిగ్రీ కెమిస్ట్రీ, ఎంఎస్‌సి, ఆర్గానిక్, అనలిటికల్, మైక్రో బయాలజీ అర్హత కలిగిన యువకులు ఈ డ్రైవ్‌కు హాజరు కావలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు www.apssdc.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ స్కిల్ కనెక్టు డ్రైవ్‌లో పాల్గనే యువత బయోడేటాతో పాటు ఆధార్, అడ్మిట్ కార్డుతో హాజరు కావాలని ఆయన సూచించారు.

## కౌలు రైతులను గుర్తించేందుకు వాలంటీర్లు సర్వే చేయాలి వ్యవసాయాధికారి శైలజ



నాతవరం: వాలంటీర్లు కౌలు రైతులను గుర్తించేందుకు సర్వే చేయాలని నాతవరం మండల వ్యవసాయాధికారి సిహెచ్.శైలజ అన్నారు. గురువారం గొలుగొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ఒక సెంటు భూమి లేకుండా ఉండి ఇతరుల భూమి కౌలు చేస్తున్న రైతుల వివరాలు సేకరించాలని తెలిపారు. అంతేకాకుండా ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకంలో రైతులను చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 18-40 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్న, సన్నకారు రైతులు ఐదు ఎకరాల భూమి లోపు ఉన్న రైతులు అర్హులు, వయస్సును బట్టి 55-200 వరకు ప్రీమియం చెల్లించాలన్నారు. 60 సంవత్సరాల నిండిన తర్వాత నెలకు రూ.3వేల పెన్షన్ లభిస్తుందన్నారు. ఏ కారణం చేతనైనా ఈ పథకంలో రైతు కొనసాగలేనట్లుతే ప్రీమియం మొత్తం వడ్డీతో పాటు వారికి తిరిగి చెల్లిస్తారన్నారు. ఆసక్తి గల రైతులు ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ వివరాలతో సమీప కామన్ సర్వీసు సెంటర్(సిఎస్‌సి) మీ సేవ కేంద్రాల్లో చేరవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండపేట, వెదురుపల్లి, గుమ్మడుగొండ పంచాయతీల వాలంటీర్లు, ఎఇఒ భారతి రైతులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రాధాకృష్ణన్ జయంతి



నాతవరం: నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాతవరం మండలం తాండవ హైస్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్రతో పాటు నాయకులు రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అక్కడ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంటా దివానం, గుడివాడ కృష్ణ, మంగళభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాజ మార్పునకు ఉపాధ్యాయులే కీలకం మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు



కోటవురట్ల: సమాజ మార్పుకు ఉపాధ్యాయులే కీలక భూమిక పోషిస్తారని మాజీ మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయ ణరాజు అన్నారు. గురువారం కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వఅహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో ఉత్తమ పౌరులుగా దిద్దగలిగేది ఒక్క ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, ఎంపిడిఒ సువర్ణరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై తల్లులకు అవగాహన కల్పించాలి తహశీల్దార్ వెంకటేశ్వరరావు



గొలుగొండ: పౌష్టికాహారంపై తల్లులకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపిడిఒ సమావేశ మందిరంలో గురువారం మండలంలో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ మాట్లాడుతూ పోషకాల వారోత్సవాలు కార్యక్రమంలో ప్రతీ గ్రామంలో ర్యాలీలు నిర్వహించడం వలన ప్రతీ ఒక్కరికి అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి, ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి రామచంద్రనాయుడు, ఏపిఎం గోవిందరావు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వంద రోజుల పాలన భేష్ : ఎమ్మెల్యే ద్వారంపూడి




కాకినాడ : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ వందరోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకొని ప్రజల చేత సభాష్ అని పించుకున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరెడ్డి కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హమీలన్నింటికీ అమలు చేసేందుకు గత మూడు నెలల కాలంలో అమలు దిశగా కృషి చేసారని ప్రజల హర్షం పొందారని అన్నారు.గత తెలుగు దేశం ప్రభుత్వం దిగిపోయే సమయానికి రాష్ట్రం రూ.2.80కోట్ల అప్పులలో కూరుకు పోయిందన్నారు.అలాగే 42వేల కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపుల బకాయిలు ఉన్నాయన్నారు.కాకినాడ స్మార్ట్ సిటీ అధికారుల అవినీతిని అక్రమ వ్యాపారాలను ఆపగలిగానని , ప్రజలు స్వేచ్ఛగా తమ కార్యకలాపాలు నిర్వహించుకొనేలా పరిస్థితులు చక్కదిద్దానన్నారు. అవినీతి మరక లేని అధికారులనే నియమించామని,కాకినాడలో 2వేలమంది వాలంటీర్ల నియామకం జరిగిందన్నారు.టిటిడి బోర్డు మెంబరుగా పని చేయడానిక తాను సిద్ధంగా లేనన్నారు.వచ్చే నవంబరు నెలలోపు కొండయ్యపాలెం బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందన్నారు. నగరంలో 10వేల ఇండ్లను రాబోయే ఉగాదిలోపు పేద ప్రజలకు ఇస్తామని తెలిపారు.నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని ఆటోలు ఇష్టాను సారంగా తిరుగుతున్నాయని నగరంలో 7వేల ఆటోలు ఉండగా బయట ప్రాంతాలల నుండి వచ్చే ఆటోలు 7వేలు ఉంటాయన్నారు.బయట ఆటోలను నగరంలోనికి అనుమతించమని ప్రయాణికులను దించిన వెంటనే ఆటోలు వారివారి ప్రాంతాలకు తిరిగి వెళ్ళాలని ఈ నిర్ణయం కొద్ది రోజలలో అమలు చేస్తామన్నారు.అలాగే వార్పు రోడ్డు విస్తరణ చేస్తామని ఖాళీ సమయాలలో ప్రతీ రోజు సాయంత్రం 4గం॥ల నుండి కాకినాడ కార్పొరేషన్ కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటలక్ష్మి, కార్పొరేటర్ రోకళ్ళ సత్యనారాయణ,వాసిరెడ్డి రాంబాబు,నల్లబిల్లి సుజాత, గోడి సత్యవతి, దానం దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొండదలఅగ్రహారం గాయత్రి విద్యామందిర్‌లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌కె.అమీన్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది: డా. చప్పిడి



కాకినాడ: ఉపాధ్యాయవృత్తి అతి పవిత్రమైనది అని, ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల భవిష్యత్తు కోసం మరింత కృషిచేయాలనీ, అలాగే పిల్లలు ఉపాధ్యాయులను పూజ్యభావంతో చూడాలని అలయన్స్ క్లబ్ అంతర్జాతీయ సలహాదారు అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక గాంధీనగర్ లో అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ అధ్యక్షులు అలై చిట్టూరి వజ్రపసాద్ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. మొదట డా సర్వేపల్లి రాధాకృష్ణగారికి నివాళులు అర్పించి అయన సేవలను కొనియాడారు. రీజన్ చైర్మన్ అలై మునిరెడ్డి మాట్లాడుతూ సున్నితభావంతో పిల్లలకు మంచి తర్పీదుని ఇవ్వాలనికోరారు, అలై దిలీప్ కుమార్ మాట్లాడుతూ పిల్లలని ప్రోత్సాహకార వాతావరణంలో చూడాలన్నారు. కార్యక్రమంలో సామర్లకోట మండల విద్యాశాఖాధికారి, సజ్జ విజయలక్ష్మీ దేవి, వడ్లమూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎ నాగేశ్వరరావు, పెద్దపూరప్పాడు ఉపాధ్యాయులు ఎజజంజ ప్రసాద్, బొజ్జ అశోక్ గార్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యకమంలో అలై బండారు భాస్కర్, సూర్యనారాయణరెడ్డి, వీర్రాజు, గౌరీ ప్రసాద్, వనుం శ్రీనివాసరావు, వ్యా.నాగమణి, వా.నూకరాజు, వనుం ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. సన్మానగ్రహితులు నలుగురు వారి వారి అనుభవాలు విపులంగా చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్నవారందరికి క్లబ్ కార్యదర్శి అలై సూర్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు, తదుపరి క్లబ్ అధ్యక్షులు వజ్రపసాద్ గారిని కూడా ఘనంగా సన్మానించారు.

## ఓటర్ల సవరణలో వాలంటీర్లు పని చేయాలి



గొలుగొండ: ఓటర్లు సవరణ కార్యక్రమంలో వాలంటీర్లు పని చేయాలని తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం వాలంటీర్లకు ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అప్పగించిన 50 కుటుంబాల జాబితాలో ఓటర్ల మార్పు, చేర్పులు చేసే బాధ్యత వాలంటీర్లు, బిఎల్‌ఒలతో కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి ఆనందరావు, ఆర్‌ఐ కొండబాబుతో పాటు బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## పాకలపాడులో వైద్య శిబిరం

గొలుగొండ: పాకలపాడు గ్రామంలో గొలుగొండ పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యాధికారి కె.ధనలక్ష్మి 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు రోగుల నుండి రక్తపూతలు సేకరించారు. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ గ్రామంలో వైరల్ జ్వరాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ షాజహాన్, హెల్త్ అసిస్టెంట్ మాణిక్యం, శ్రీను, ఎఎన్‌ఎంలు లక్ష్మి , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యులు రోల్ మోడల్‌గా నిలవాలి

- లక్ష్యాన్ని చేరుకునే మార్గాన్ని విద్యార్థులకు చూపండి
- బెస్ట్ అకడమీషియన్ అవార్డులు ప్రదానం
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్ర విశ్వకళాపరిషత్: 21 శతాబ్ధం ఆకాంక్షలకు అనుగుణగా పనిచేసే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆచార్యులపై ఉందన్నారు. అవార్డులు ఆచార్యులపై బాధ్యతలను పెంచుతాయని, రోల్ మోడల్‌గా ఉపాధ్యాయులు నిలవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ పనిచేయడం, ఆయన వేసిన బలమైన పునాదులు వర్సిటీకి మరింత ప్రతిష్టను చేకూర్చాయన్నారు. అనంతరం ఫ్యాకల్టీక్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసారు. అనంతరం ఏయూ సెనేట్ మందిరంలో న్విహించిన కార్యక్రమంలో వర్సిటీకి చెందిన ఆచార్యులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్





అకడమీషియన్ అవార్డులను ప్రదానం చేశారు.

కామర్స్‌మేనేజ్‌మెంట్ నుంచి ఆచార్య డి.ఎం షీబా రాణి, హ్యూమన్ జెనిటిక్స్ ఆచార్యులు జి.సుధాకర్, మెకానికల్ ఇంజనీరింగ్ ఆచార్యులు సి.హెచ్ రత్నం, హెచ్‌ఆర్‌ఎం విభాగ ఆచార్యులు కె.జాన్, జియాలజీ ఆచార్యులు ఎం.జగన్నాధ రావులకు 2019 సంవత్సరానికి ఈ అవార్డులను అందించారు. అనంతరం మాట్లాడుతూ నేటి తరం యువతలో స్పూర్తిని నింపే దిశగా ఆచార్యులు సాగాలన్నారు.

వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులను మలచే శక్తి ఆచార్యులకే ఉందన్నారు. వర్సిటీ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చే శక్తి ఆచార్యులకే ఉందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ మనందరికి ఆరాధ్య గురువుగా నిలచిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌లోని లక్షణాలను ప్రతీ ఆచార్యుడు పుణికిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఫ్యాకల్టీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అద్యక్షులు పి.విశ్వనాథం, కార్యదర్శి పి.ప్రేమానందం, ఆచార్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకే ఉపాధ్యాయుడు

# డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

- గీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు సహా పలువురికి సన్మానం



సాగర్‌నగర్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 131వ జయంతితో పాటు ఉపాధ్యాయ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, ఉపాధక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణరావు, గీతం సలహదారు ప్రొఫెసర్ కె.కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్ మాట్లాడుతూ గీతంను ప్రపంచంలో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడానికి బోధన, పరిశోధనల ద్వారా అధ్యాపకుల సహకారం అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో విలువలతో కూడిన వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. అధ్భుతమైన ఆవిష్కరణల ద్వారా ప్రపంచ గతిని మార్చిన ఘనత విశ్వవిద్యాలయాల లోని అధ్యాపకలదేనని ఆయన పేర్కొన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకే ఉపాధ్యాయుడని అందుకే ఆయనను తన ఆదర్శమూర్తిగా భావించామని తెలిపారు. ఉపాద్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవలని పిలుపునిచ్చారు.

గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ బోధన, పరిశోధన ద్వారా విశ్వవిద్యాలయం అద్యాపకులు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలని సూచించారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లలో అగ్ర స్థానానికి గీతం చేరుకోవాలంటే అద్యాపకుల సహకారం అవసరమన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ యువతరాన్ని, సమాజాన్ని ప్రభావతం చేయగల శక్తి ఒక ఉపాద్యాయులకే ఉందన్నారు. విద్యార్థులను విలువలతో, నైపుణ్యంతో తీర్చిదిద్ది దేశానికి ఉత్తమ పౌరులను అందించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, ప్రొఫెసర్ కె.రామకృష్ణరావు,ప్రొఫెసర్ కె.కోటేశ్వరరావులను ఘనంగా సన్మానించి విద్యారంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, పెద్దఎత్తున బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే దేవుళ్లు

## శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : విద్యార్థుల భావితరాలకు తీర్చిదిద్దే ఉపాధ్యాయులే దేవుళ్ళు అని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కై వంగనిదే మానై వంగునా అంటూ నేటి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును నిర్ధేశించేది ఒక్క ఉపాద్యాయుడే నని, అలాంటి విద్యార్థులు ఇక్కడ చదువుకుని, విదేశాలలో ఉద్యోగానికి వెళ్లిపోవడం భాధగా ఉందన్నారు. మన దేశంలో నేర్చుకున్న విజ్ఞానాన్ని విదేశాల అభివృద్ధికి ఉపయోగించే కన్నా, మన దేశం కోసం ఉపయోగిస్తే ఆర్థికంగా మన దేశం ఇంకా ముందుకు వెళుతుందని అన్నారు. గురువు అంటే ప్రతీ విద్యార్థి లోని చీకటిని తొలగించి జ్ఞానం అనే జ్యోతిని ప్రకాశింపజేసే వారే గురువులు అని కొనియాడారు. తల్లి మొదటి గువువైతే, ఉపాధ్యాయుడు రెండవ వని అన్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రతీ స్కూల్ ని భలోపేతం చేయడం కోసం అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టారని, దానివలన ఇప్పుడున్న విద్యావ్యవస్థ ఇంకా మెరుగుపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రతీ పాఠశాలకు కావలసిన మౌళిక సదుపాయాల ఏర్పాటు చేయించారని, ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్నభోజనాన్ని కూడా ఏర్పాటు చేసారని అన్నారు.

ప్రతీ విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేలా చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్ధేశించుకున్నారని అన్నారు. కొన్ని స్కూల్ లో విద్యార్థులు రాక మూసి వేశారని , వాటిని కూడా తొందరలోనే తిరిగి తెరుస్తామని , మళ్లీ యధా విధిగా స్కూల్ ని నడిపిస్తామని తెలిపారు.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఉపాద్యాయుడు పట్ల గౌరవ మర్యాదలతో మసులుకుంటు, అంకిత భావంతో చదువుకుంటే భవిష్యత్ బంగారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థికి దిశానిర్ధేశం చేసేది ఉపాద్యాయులే అని వారే దేవుళ్లని అన్నారు. ఒక ఐ.ఏ.ఎస్ ని గానీ, ఐపిఎస్ గానీ ఏ ఉన్నత పదవులు సాధించాలన్నా వారిని ఉపాద్యాయులే తీర్చిదిద్దగలరన్నారు. వారు వృత్తి పట్ల ఎంతో అంకిత భావంతో పని చేస్తారని, తాను ఇప్పుడు ఈ స్థానంలో ఉండడానికి తన గురువులే కారణమని అన్నారు. వారికి జీవితాంతం కృతజ్ఞుడినని తెలిపారు...

జిల్లా జాయింట్ కలెక్టర్ డా: కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలవాల్సిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు. ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాద్యాయుల చేతిలోనే ఉందని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే అవకాశం వారికి మాత్రమే ఉందన్నారు.

ఈ సందర్భంగా ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపిక అయిన వారికి దుశ్శాలువా , మెమొంటో లతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి కె. చంద్రకళ , జిల్లా సర్వశిక్షాభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాసరావు మరియు ఉపాద్యాయ సంఘ నాయకులు, జిల్లా నుండి వచ్చిన ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# 7న నగరానికి ఉపముఖ్యమంత్రి బాషా రాక

## రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫరూకీ

విశాఖ సిటీ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా శనివారం విశాఖ వస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫరూకీ తెలియజేశారు .రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మద్దిలపాలెంలో గల పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి అంజాద్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొంటారు . వీరితో పాటు పార్టీ శాసన సభ్యులు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ , నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ,శాసన సభ్యులు నాగిరెడ్డి , సమన్వయకర్తలు, పార్టీ పెద్దలు, ముస్లిం మైనార్టీ విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

అదే రోజు సాయంత్రం కోటవీధి దగ్గరలో గల దర్గా విశాఖ మదీనా రహీమ్ తుల్లా హాలీహి ఉత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఆదివారం ఉదయం వుడా చిల్డ్రన్ థియేటర్లో ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషాకు పౌర సన్మానం జరుగుతుందని తెలిపారు .ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్తంశెట్టి శ్రీనివాస్ ,మరియు నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముస్లిం మైనారిటీ పెద్దల సమక్షంలో జరుగుతుందని తెలిపారు .



పై కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ విభాగానికి చెందిన నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

### చిదంబరానికి ఊరట

న్యూఢిల్లీ : ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో కేంద్ర మాజీ మంత్రి చిదంబరానికి ఊరట లభించింది. ఈ కేసులో చిదంబరానికి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం గురువారం బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ కోసం ప్రత్యేక న్యాయస్థానంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.






# ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు డైరెక్టర్‌గా కెకెఘోష్ బాధ్యతల స్వీకరణ

గాజువాక: విశాఖ ఉక్కుకర్మాగారం ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్(ప్రోజెక్ట్స్)గా కె.కె.ఘోష్ గురువారం నుంచి నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఉక్కుయాజమాన్యం ఒకప్రకటనద్వారా తెలిపారు. 1983 మేనేజ్‌మెంట్ ట్రైనీ బ్యాచ్‌కు చెందిన ఘోష్ ఉక్కుకర్మాగారంలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఇండస్ట్రీలో అపార అనుభవం ఉంది. మిల్స్‌అండ్ లాజిస్టిక్స్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వైరాడ్ మిల్‌లో హెచ్‌ఓడిగా, రోలింగ్ మిల్స్ విభాగంలో జనరల్ మేనేజర్‌గా విధులు అత్యంత సమర్ధనీయంగా నిర్వహించి, ఉన్నత స్థాయి క్రమశిక్షణ, పరిపాలనా సామర్థ్యం కల్గిన అధికారిగా గుర్తింపుఉందని సంస్థ పేర్కోంది.



# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి మహోత్సవాలు



గ్రేటర్ విశాఖ 39వ వార్డు మురళీనగర్‌లోగల రోజా డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ పక్కవీధిలో ఉన్న శ్రీ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం వినాయకునికి శ్రీ గణేష్ యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ కమిటీ సభ్యులు లోహిత్, హర్ష, మణికంఠ, దినేష్, బాల, నాగేంద్ర మరియు ఆర్గనైజర్ పైడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాపై తప్పుడు కేసులు పెట్టించారు

కాకినాడ: కరణం బలరాం, నిమ్మల రామానాయుడు, వెలగపూడి రామకృష్ణ, కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, చింతమనేని ప్రభాకర్, యరపతినేని శ్రీనివాసరావు, కోడెల శివప్రసాదరావులపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టించిందని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గురువారం కాకినాడలో జరుగుతున్న టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పుడు కేసులు పెడితే భయపడిపోతామని అనుకుంటున్నారని, తప్పులు చేయలేదు కాబట్టి.. భయమనేమాట తెలుగుదేశం పార్టీకి ఉండదని ఆయన స్పష్టం చేశారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com